

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
డిసెంబర్ 12, 2010

ENTERED





నయా సెలూన్లు అవే సవాళ్ళు...

హ్యాపీ బర్త్‌డే

(2010 డిసెంబర్ 12 నుంచి
2010 డిసెంబర్ 18 వరకు)

పి. సాకేత్
5సం॥,డిసెంబర్-16
అన్నపూర్ణ-శ్రీనివాసరావు
వేమవరం-ప్రకాశం

సిహెచ్. నీహారిక
9సం॥,డిసెంబర్-12
సునీత-గోపి
మామిడికుదురు-తూ॥గో॥

పి. శృతి
4సం॥,డిసెంబర్-17
మంజుల-అంజయ్య
యాచారం-రంగారెడ్డి

బి. ప్రభు అభిషేక్
12సం॥, డిసెంబర్-12
అనిల్‌కుమార్
కొరసవాడ-శ్రీకాకుళం

కోమలి
7సం॥, డిసెంబర్-2003
సుజాత-అరుణ్
జమిస్తాన్‌పూర్-హైదరాబాద్

కె. మౌనోగ్ని
2సం॥,డిసెంబర్-18
సమత-రాజేష్‌రెడ్డి
కాజ-గుంటూరు

ఎం. అభివర్షిణి
డిసెంబర్-13
మేరి-సాంబశివరావు
పెదకాకాని-గుంటూరు

సిహెచ్. కిరణ్మయి
2సం॥, డిసెంబర్-14
వైదేహి-చిరంజీవాచార్యులు
మెదక్

ఎం. విష్ణువర్థన్
5సం॥,డిసెంబర్-15
సునీత-గుణశేఖర్
రేణుగుంట-తిరుపతి

ఎన్‌కె. ఇర్ఫాన్‌అలి
డిసెంబర్-15
షాహీన్-జహంగీర్
మౌలాలి-హైదరాబాద్

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020
email-
venkateshcartoon@gmail.com

ENTERED

ఏమిటా ఆందోళనలు!

మన తెలుగునాట ఇన్ని భిన్న దృశ్యాలా! ఔరా! వాటిని చూచుచుండ ఒక్కొక్క తూరి మనసు కరిగిపోవుచున్నది. మరియొకసారి రక్తం ఉడికిపోతున్నది. ఇంకొక తడవ అసహ్యం వేయుచున్నది.

అటు చూడుడు. ఎవరో ఏమిటో... చూచుచుండ కార్మికుల వలె వున్నారు. వీధుల్లో అర్ధనగ్న ప్రదర్శనలు చేయుచున్నారు. అరె మరొక దిక్కున చెవిలో పువ్వులు అలంకరించుకొని తమ నిరసన తెలియచేయుచున్నారు. వారెవా...మరికొందరు ... మూతికి చిక్కము కట్టినట్టు నల్లవస్త్రము చుట్టుకొని మౌన ప్రదర్శన చేయుచున్నారు. ఈ దిక్కున మోకాళ్ల మీద నడుచుచున్నారు. అరే ... వీరు ఏకంగా వీధుల్లోనే వంటా వార్పు చేయుచుండిరే... వారెవ్వా...వీరు ఏకంగా విగ్రహాలకు...పశువులకు వినతి పత్రాలు సమర్పించుచున్నారు. అయ్యారే ...మరొక చోట దిష్టిబొమ్మలు దగ్ధం చేయుచున్నారు. అయ్యో...వీరు ఉరితాళ్లను తగిలించుకొని తమ నిరసన తెలుపుతున్నారు. మరికొందరు ఏకంగా భిక్షాటన గావించి తమ గోడు వినమంటున్నారు. అక్కటా ఎంత కష్టము వచ్చినది. కొందరు తమ పనిలో ఉపయోగించే చేటలతోనే ప్రదర్శన చేయుచున్నారు. అరే... బీడీ కట్టల దండలు మెడలో వేసుకొని నిరసన చెప్తున్నారే... వీరేంటి ఏకంగా పొర్లు దండాలు పెడుతున్నారు? అటు చూడుము... చీపుళ్లతో రోడ్లు ఊడ్చి తమ గోడు వినమంటున్నారు.

వీరు చూడుడు. ఉద్యోగులనుకుంట! వీధుల్లో బస్సు అద్దాలు తుడిచి తమ కష్టాలు వినమంటున్నారు. హతోస్మి! విద్యాబుద్ధులు చెప్పే గురువుల్లాగున్నారు... వీరికీ తప్పలేదా! వీధుల్లోనే పాఠాలు చెప్పి... పరీక్షలు పెట్టుచున్నారు. మరొకచోట కళ్లకు గంతలు కట్టుకొని మానవహారం కట్టారే! వీరు చూడుడు ఏకంగా...ఆకలి గర్జన చేయుచున్నారు. వారెవా...వీరు ఏకంగా వాటర్ ట్యాంక్ ఎక్కి కూర్చుని నిరసన తెలుపుతున్నారే!

* * *

ఇది ఏమి చోద్యము?! తమ మానాన తాము ప్రశాంతముగా గోడు తెలుపుకొంటున్న వారిపై రక్షక భటులు దాడి చేయుచున్నారు? ఈడ్చుకెళ్లి వాహనాల్లో పడవేయుచున్నారే... అయ్యారే... మాతృమూర్తులని కూడా చూడకుండా పురుష రక్షకభటులు చేయిచేసుకొనుచుండిరే. వారు...కోరరానిది కోరలేదే! కూసింత జీతము పెంచమని, సర్కారీ గొడుగు కిందకు వచ్చేందుకు అనుమతించమనే కదా వేడుకొనుచుండిరి! అదే పెద్ద అపరాధమైనట్టు బాదుచుండిరే! ఇంత జరుగుచున్న తెలుగునాడును ఏలుచున్న పాలకులెక్కడ వుండిరి?

* * *

ఇంకెక్కడి ఏలికలు?! పదవుల పంపకంలో మునిగితేలుతున్నారు. కోరుకొన్న పదవులకోసం...కుమ్ములాటలు, శిగపట్లతోనే సరిపోవుచుండె. చీటికి మాటికి విమానాల్లో దేశ రాజధానికి పోవుటకే సమయము చాలుటలేదాయె. మేడమ్ గారి కటాక్షవీక్షణాలకోసం ఎదురుచూచుటలోనే అలసిపోవుచుండిరి....

ఇంక కార్మికులు, ఉద్యోగుల గోడు వినే తీరిక వారికి ఎక్కడిది? అకటా ఏమిటా ఆందోళనలు? ఏమైనదీ తెలుగునాడుకు!

✶

ఈ సంచికలో....

టపా	...	2
ఈ పేజ్	...	3
కవిత్వమ్	...	6
రుచి	...	7
సీరియల్	...	8
తెల్సా	...	11
సినిమా	...	12
అట్టమీది కథ	...	14
కథ	...	18
కొత్త పుస్తకాలు	...	21
బాలనేస్తాలు	...	22
మాటలకోట	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4
మూఢత్వం పోగొట్టిన పుస్తకం

ప్లాటినం మెరుపుల్.... 10

ఆదర్శం ... 20
ఆదర్శనీయుడైన ప్రజాప్రతినిధి



చక్కటి కథ

నవంబర్ 28-2010 ఆదివారం ప్రజాశక్తి అనుబంధంలోని కూచిభట్ల శ్రీనివాసశాస్త్రి గారి 'చిగురులు వేసిన కలలన్నీ...' కథ చాలా చక్కనిది. సమాజంలో ఇంకా పాతబడిన భావాలు బలంగా ఉన్నాయి. వాటికి ఈకథ చెక్ పెట్టింది. సమాజంలో నిరంతరం ప్రతీదీ మార్పుకు గురికాక తప్పదు. ఆ మార్పులోనే ప్రగతిశీలమైనది ముందుకు వస్తుంది. వసంత రుతువు వస్తే ఎండిన కొమ్మ కూడా చిగురిస్తుంది. కథలోని జీవితాలు చిగురులు వేసిన కొమ్మలు. రచయితకు, ప్రజాశక్తికి అభినందనలు.

పరుచూరు వెంకటేశ్వరరావు,
మంగళగిరి, గుంటూరు.

అభినందనీయం

ఈవారం అట్టమీది కథ 'పాజిటివ్ పెళ్ళిళ్ళు' చదువుతుంటే నిజంగా ఎయిడ్స్ సోకినవారి గురించి పట్టించుకునే ప్రసాద్ మహాపురుషుడిలా అనిపించాడు. జీవితం అయిపోయింది అనుకునే సమయంలో ఆదుకోవడం గొప్ప విషయం. ఎంతో మంది ఈ వ్యాధి సోకి తల్లిదండ్రులకు, బంధువులకు దూరమై నరకయాతన అనుభవిస్తారు. అలాంటి వారికి ఒక మ్యారేజ్ బ్యూరో, హాస్టల్ పెట్టడం, వాళ్ళకు కౌన్సిలింగ్ ఇవ్వడం అనేది అభినందనీయం. హ్యాట్సాఫ్ టు ప్రసాద్ గారు.

మోతి మోహనరంగా, సూర్యాపేట.

మంచి వంటకాలు

ప్రపంచ ఎయిడ్స్ దినంగా డిసెంబరు 1ని ఎంచుకోవడంలో ఆంతర్యం బాగుంది. కుంభకోణ భారతంగా మారడం విషాదకరం. కొబ్బరి అన్నం, క్యారెట్‌రైస్, బంగాళ దుంపల అన్నం సరైన వంటకాలు. పెన్నులమ్మే కుర్రాడు, వైద్య విద్యార్థి కావడం విచిత్రం. పెద్దా చిన్నా అంశాలు బాగున్నాయి. చిత్రాలు బాగున్నాయి. 'కోడిపుంజు- మణి' బొమ్మల కథ బాగుంది.

వాస్తు రామచంద్ర,
రాంజీనగర్, నెల్లూరు.

అట్టమీదికథ బావుంది

ఈవారం పాజిటివ్ పెళ్లిళ్ల కవర్ స్టోరీ బాగుంది. నేడు హెచ్ ఐ వి పాజిటివ్ వున్న వారి సంఖ్య పెరుగుతూనే వుంది. వాళ్లకు రోగ నివారణకోసం వైద్య సహాయం అందచేయాలి. ముందు రోగాలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలి. వారి సాదకబాధకాలు, కష్టాలు తొలగించాలి. తప్పని పరిస్థితులలో పాజిటివ్ పెళ్లిళ్ల చేయవచ్చు. ముందు రోగ నివారణకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కృషిచేయాలి.

టి. శ్రీరామమూర్తి,
గాజువాక, విశాఖ.

పాజిటివ్ పెళ్ళిళ్ల విషయాలు బాగున్నాయి. చక్కని వ్యాసం.

ఆచార్య నూతి నారాయణరావు,
గడ్డి అన్నారం, హైదరాబాద్.

విలువైన వ్యాసం

ముఖచిత్ర కథనం పాజిటివ్ పెళ్ళిళ్ళు వ్యాసం బాగుంది. డిసెంబర్ 1 ఎయిడ్స్ సందర్భంగా వచ్చిన ఈ వ్యాసం చాలా విలువైనది. శ్రీనివాస హనుమత్ ప్రసాద్ చేస్తున్న ఈ పని చాలా అమూల్యమైనది. అయితే ఈ పాజిటివ్ పెళ్ళిళ్ల విషయంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, కట్న కానుకలు అడుగుతున్నారంటే వారిని ఏమనుకోవాలి? మృత్యుదేవత ముందు నిలబడి కట్నకానుకలు, కులం, మతం అన్నారంటే తరతరాల ఆధిపత్య భావజాలం మనలో ఎంత బలంగా పాతుకుపోయిందో అర్థమౌతోంది. ఇది చాలా విచారకరమైన అంశం. మనలో మాటలో అవినీతి భారతం చాలా బాగుంది. రాజా మోగించిన అవినీతి బాజా యూ.పి.ఏకు, డి.ఎం.కె అధ్యక్షుడు కరుణానిధి చెవులకు ఇంపుగా ఉందేమో కాని, దేశప్రజలు ఈ అవినీతి కంపును అసహ్యించుకుంటున్నారు. చిగురులు వేసిన కలలన్నీ కథ చాలా బాగుంది. రుచిలో క్యారెట్‌రైస్, కొబ్బరి అన్నం, పొటాటోరైస్ చాలా బాగున్నాయి. తయారు చేసుకోవడానికి సులభంగా ఉన్నాయి. కోడిపుంజు బొమ్మల కథ చాలా బాగుంది.

మార్బూరు అజయ్ కుమార్,
చిలకలూరిపేట.

సరైన సమయంలో ఇచ్చారు

'అవకాశాలు మన దగ్గరకు రావు. మనమే వాటిని సృష్టించుకోవాలి' అంటారు అనుభవజ్ఞులు. నాటకాలలో నటీ నటులుగా రాణించాలంటే, నాటక సమాజాలకు వెళ్ళి అక్కడ సీనియర్ నటీనటులు చేస్తున్న రిహార్సిళ్ళు చూడాలి. పాత్రలను, దృశ్యాలను అవగాహన చేసుకోవాలి. ఉపాధ్యాయుడు కూడా తాను చెప్పబోయే పాఠాలను ముందుగా ఆకళింపు చేసుకోవాలి. పాఠంలో విద్యార్థులకు ఎలాంటి సందేహాలు వస్తాయో ముందుగా ఊహించాలి! అప్పుడే సరైన బోధకుడు కాగలుగుతాడు. అందుకేనేమో! ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులుగా వుంటే తప్ప తరగతిలో పాఠాలు బోధించలేరన్న మహాకవి రవీంద్రనాథ్ టాగూర్ మాటలు అక్షర సత్యాలు. అలాంటి మహనీయుడు జన్మించిన బెంగాల్ రాష్ట్రంలో పుట్టిన సుబోధ్ బిస్వాస్ పెన్నులు (కలాలు) అమ్ముతూ, చదువుతూ, వైద్యవిద్యార్థి కావడం, అదీ రవీంద్రనాథ్ టాగూర్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ వారి

ఆర్థిక సాయం అర్హత పొందడం నేటి ఎందరో విద్యార్థులకు గొప్ప స్ఫూర్తిదాయకం. ఇక ఎయిడ్స్ డే సందర్భంగా అందించిన అట్టమీది కథ 'పాజిటివ్ పెళ్ళిళ్ళు' బావుంది. ఆ సంస్థ వ్యవస్థాపకులు శ్రీనివాస హనుమత్ ప్రసాద్ కృషి, పట్టుదల విస్తృత ప్రచారం, ధైర్యంగా ముందుకెళ్తున్న ఆయన దీక్ష హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులకు అమూల్య వరం. వారు ఎయిడ్స్ అవగాహనపై వీధినాటికలు ప్రచారం చేయించాలని కోరుకొంటున్నాము. మరిన్ని జోక్సు, చిన్నకథలు ఎక్కువగా ఇవ్వాలి.

జోగిమహంతి సుధాకర్
పట్నాయక్, కాకినాడ.

నష్టం తెలిసింది

రెంటాల జూనియర్ వ్యాసంలో మోనాపలి ధోరణి వలన ప్రేక్షకులకు ఎంత నష్టమో వివరించారు. ఆయన ప్రస్తావించిన అంశాలన్నీ సరిగ్గా వున్నాయనిపించింది. ఇక ఈ వారం పాజిటివ్ పెళ్లిళ్ల పేరయ్య గురించి ఇవ్వడం టైమ్లీగా వుంది. నిజంగా ఇలాంటివారు ఎంతమంది వుంటారు చెప్పండి! ఎవరో ఒకరు ఇలాంటి కార్యక్రమాలను నెత్తికెత్తుకోబట్టే మంచి పనులు ఇంకా జరుగుతున్నాయి. కథ కూడా బావుంది. మరిన్ని కవితలు ఇవ్వాలని కోరుకుంటున్నాం. జోక్స్ వారం వారం ఇవ్వండి.

మధుమతి, విజయవాడ.

★

ఈ మెయిల్‌ను తలదన్నే

కమ్యూనికేషన్ టూల్



కమ్యూనికేషన్ రంగంలో ఒక నవశకానికి ఫేస్‌బుక్ నాంది పలికింది. తపాలా సర్వీసుల ద్వారా ఉత్తరాల పంపిణీని ఇమెయిల్ దాదాపు కనుమరుగు చేయగా, ఇప్పుడు దాన్ని తలదన్నే ఓ అధునాతన ఉత్పత్తిని ఫేస్‌బుక్ రూపొందించింది. ఫేస్‌బుక్ ఓ సోషల్ నెట్‌వర్కింగ్ సైట్. ఈ సైట్ నుండి అనేకమందితో కనెక్ట్ అయ్యేందుకు, ఒకరి మనోభావాలను మరొకరు పంచుకునేందుకు ఇది వేదికగా ఉపకరిస్తుంది. దాదాపు అర బిలియన్ (50కోట్లు) మంది ఈ సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌లో సభ్యులుగా వున్నారు. తన వినియోగదారులకు మరింత చేరువయ్యే దిశలో ఇమెయిల్, ఎస్ఎంఎస్, చాట్, సోషల్ నెట్‌వర్కింగ్ వంటి వివిధ కమ్యూనికేషన్లను మేళవించి ఒక కొత్త ఉత్పత్తిని తీసుకొచ్చింది. ఈ కొత్త ఉత్పత్తికి సంబంధించిన వివరాలను ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బెర్గ్, సహ వ్యవస్థాపకుడు ఆండ్రూ బోస్‌వర్త్ నవంబర్ 15న అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో (సిలికాన్‌వ్యాలీ)లో ప్రకటించారు.

సమాచార పంపిణీ అనేది పూర్వకాలం నుండి రకరకాల రూపంలో జరుగుతూనే వుంది. వార్తాహరులతోనూ, పావురాలతోనూ సందేశాలను పంపడం గురించి మనం చదువుకున్నాం. తపాలా వ్యవస్థ రూపొందిన తరువాత ఒకచోట నుండి మరోచోటుకి సమాచార పంపిణీ చాలా సులభతరమైంది. స్పీడ్‌పోస్టులు, కొరియర్ సర్వీస్‌లు వంటివి సమాచార పంపిణీని మరింత వేగవంతం చేశాయి. అయితే అధునాతన సాంకేతికాభివృద్ధి చెందడం, ఇంటర్నెట్ అందుబాటులోకి రావడంతో అనేక సౌకర్యాలు మన ముంగిట నిలిచాయి. వాటిలో ప్రముఖంగా చెప్పదగినది ఇమెయిల్ సర్వీస్. క్షణాల్లో సమాచారాన్ని అందిపుచ్చుకోవడం దీని ప్రత్యేకత. దీంతో మొబైల్ విప్లవం మరో ప్రత్యేకతను సంతరించుకోవడంతో ఎస్ఎంఎస్‌లు, ఎంఎంఎస్‌ల ద్వారా క్షణాల్లో సమాచారాన్ని తెలుసుకోగలుగుతున్నాం. ప్రపంచంలో వేగంగా జరుగుతున్న మార్పులకు అనుగుణంగా సమాచార వ్యవస్థలోనూ వేగం పెరిగింది. వినియోగదారులూ అదేరీతిలో స్పందిస్తున్నారు. దీన్ని మరింత వేగవంతం చేసేందుకు ఇమెయిల్ సర్వీసులనందిస్తున్న అనేక సంస్థలు అనునిత్యం పోటీ పడుతూనేవున్నాయి. ఆ కోవలోనే ఇమెయిల్‌ను తలదన్నే రీతిలో సరికొత్త కమ్యూనికేషన్ టూల్‌ను ఫేస్‌బుక్ ఆవిష్కరించింది.

కమ్యూనికేషన్ రంగంలో ఒక నవశకానికి ఫేస్‌బుక్ నాంది పలికింది. తపాలా సర్వీసుల ద్వారా ఉత్తరాల పంపిణీని ఇమెయిల్ దాదాపు కనుమరుగు చేయగా, ఇప్పుడు దాన్ని తలదన్నే ఓ అధునాతన ఉత్పత్తిని ఫేస్‌బుక్ రూపొందించింది. ఫేస్‌బుక్ ఓ సోషల్ నెట్‌వర్కింగ్ సైట్. ఈ సైట్ నుండి అనేకమందితో కనెక్ట్ అయ్యేందుకు, ఒకరి మనోభావాలను మరొకరు పంచుకునేందుకు ఇది వేదికగా ఉపకరిస్తుంది. దాదాపు అర బిలియన్ (50కోట్లు) మంది ఈ సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌లో సభ్యులుగా వున్నారు. తన వినియోగదారులకు మరింత చేరువయ్యే దిశలో ఇమెయిల్, ఎస్ఎంఎస్, చాట్, సోషల్ నెట్‌వర్కింగ్ వంటి వివిధ కమ్యూనికేషన్లను మేళవించి ఒక కొత్త ఉత్పత్తిని తీసుకొచ్చింది. ఈ కొత్త ఉత్పత్తికి సంబంధించిన వివరాలను ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బెర్గ్, సహ వ్యవస్థాపకుడు ఆండ్రూ బోస్‌వర్త్ నవంబర్ 15న అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో (సిలికాన్‌వ్యాలీ)లో ప్రకటించారు.

"ఇమెయిల్ చేయడం పెద్ద లాంఛనంగా వుంది. సబ్జెక్ట్ రాయడం, సిసి, బిసి వంటి ఖాళీలను నింపడం... ఇదంతా ఒక పెద్ద ప్రక్రియగా చేయాల్సివస్తోంది. చాలా మందకొడిగా, నెమ్మదిగా వుండే ఈ ఇమెయిల్ వ్యవహారం నవతరానికి పనికిరాదు" అని మార్క్ జుకర్‌బెర్గ్ వ్యాఖ్యానించారు. ఫేస్‌బుక్ సంస్థ రూపొందించిన సర్వీస్ చాలా ఇన్‌ఫార్మల్‌గా వుంటుంది. దీంతో సులభంగా, సునాయాసంగా సందేశాలు పంపుకోవచ్చు. అనేక యూజర్ ఫ్రెండ్లీ ఫీచర్స్ దీనిలో వుంటాయని, ప్రైవసీ, స్పామ్ తదితర అంశాలలో మిగిలిన సంస్థలకంటే తమది మెరుగ్గా వుంటుందని ఆయన చెప్పారు. ఫేస్‌బుక్‌లో వున్న యూజర్‌నేమ్‌తోనే ఎఫ్‌బి.కామ్ (ఉదా: name@fb.com) అనే ఐడీ ఇస్తామని తెలిపారు. అయితే ఈ సదుపాయం వెంటనే అందుబాటులో వుండదని, మెల్లమెల్లగా ప్రవేశపెడతామని చెప్పారు. ఇప్పటికిప్పుడు ఇమెయిల్ అంతరించిపోతుందని తాము చెప్పడంలేదని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో వుంచుకొని ఈ ఉత్పత్తిని రూపొందించామని అన్నారు.

ఫేస్‌బుక్ కొత్త ఉత్పత్తి మొత్తానికి ఇమెయిల్ రంగంలో మొదటి మూడుస్థానాల్లో వున్న హాట్‌మెయిల్ (మైక్రోసాఫ్ట్), యాహూ, గూగుల్ సంస్థలను డిఫెన్స్‌లో పడేసింది. మరి ఈ సవాల్‌ను ఎదుర్కోవడానికి వారు ఏమి చేయబోతున్నారో చూడాలి. మొత్తానికి ఒక వినూత్న సంచలన ఉత్పత్తితో ఫేస్‌బుక్ తన స్థాయిని పెంచుకుని మైక్రోసాఫ్ట్, గూగుల్, యాహూల చెంత చేరింది.

- కె.ఎక్స్.రాజు

మూఢత్వం పోగొట్టిన పుస్తకం

- కందుకూరి వీరేశలింగం

వేసవికాలపు సెలవులు అయిన తరువాత రెండవ యర్ధ సంవత్సరమునందే పాఠశాలలో నేను ప్రవేశించినాను. సంవత్సరాంతమునఁ పరీక్ష జరుగునప్పటికి తోటి బాలురనందరిని మించి చక్కగా పరీక్షయందు ఁదేటి మా తరగతిలో మొదటి బహుమానమును బొందితిని. ఆ సంవత్సర మాకస్మికముగా మా పాఠశాలా మందిరము పరశురామప్రీతి యయిపోయినందున నా యగ్ర బహుమాన పుస్తకము సహిత మగ్నిహోత్రునకే యర్పిత మయపోయినది. అప్పటి నుండి కడవటికును పాఠశాలలో నేను బహుమతి పొందని తరగతి లేదు. పాఠశాల కాలిపోయిన తరువాత నూతన భవనము నిర్మింపబడువరకును కొంతకాలము పాఠశాల చిత్రవస్తు ప్రదర్శనశాలలో బెట్టబడినది. అక్కడ నేను రెండవ తరగతిలో జదువజొచ్చితిని. అప్పటికే నాకు దెలుగు పుస్తకములయందభిలాషయు హెచ్చినది. అందుచేత బాఠశాలకు పోయి యుండిన కాలమునందు దప్పు మిగిలిన కాలమునందంతటను మాయింట గల తాటాకు పుస్తకములనే చదువుచుండసాగితిని. ఇట్లు తాటాకు పుస్తకములను మరగి యింగ్లీషు పుస్తకముల నుపేక్షించుచుండుట చూచి పెక్కు తడవలు నా తల్లియు, ముత్తవ తల్లియు నన్ను నయమున భయమున మందలించి కార్యము గానక మా యింటికి సమీపమునందే వాసము చేయుచున్నాను. కానుకొలను రామచంద్రుడుగారను పేరు గల మా యుపాధ్యాయుని యొద్దకు బోయి నేనింట ఇంగ్లీషు పుస్తకములను ముట్టుచుండుటయే లేదనియు, నన్ను శిక్షింపవలసినదనియు నొకనాడాయనను వేడుకొనిరి. నేనింగ్లీషు పాఠమొప్పగింపని దినమొక్కటియు లేదనియు, నేను నా తరగతిలో బ్రతిపాఠమునందును మొదటివాడనుగానో రెండవ వాడనుగానో యుందుననియు చక్కగా జదువుచు నల్లరి యెట్టిదో యెరుగనివాని నెట్లు దండింతుననియు, అయినను మీ వాని మీద నికముందొక కన్ను వేసి చూచుచుండెదననియు చెప్పి యాయన వారిని బంపివేసెను. ఆయన చెప్పినట్లు నే నల్లరి చేయక, అయోగ్యముగా బ్రవర్తింపక పాఠశాలలో నుపాధ్యాయులకెల్ల బరమ విధేయుడనయియే యుండెడివాడను. అది పోనిండు. పయియుట్లుభయులలో నెవ్వరు చెప్పినదియు నసత్యము కాదు. నేనింటికడ ఇంగ్లీషు పాఠములను జదువకుండుటయు సత్యమే. పాఠశాలలో బాఠముల జక్కగా నొప్పగించు చుండుటయు సత్యమే.

నేను గొన్ని సమయములందు దారి నడచునప్పుడు పాఠములు చదువలేకపోయినను, నావంతు మొట్టమొదటనే కాక యొకరిద్ద ఱొప్పగించిన తరువాత వచ్చిన పక్షమున బాఠమును నిర్దుష్టముగా నొప్పగింపగలిగెడివాడను. చదువని నాడెప్పుడైన నుపాధ్యాయుడు మొదటనే నన్నప్పగింపు మనిన యెడల నేను వెంటనే పుస్తకము చేత బుచ్చుకొని దిగువకు బోయి చదివి యైదు నిమిషముల లోపల దప్పులు లేక యొప్పగింపగలిగెడివాడను.

ఈ కాలములో నాకు బురాణములు చదువు పిచ్చి యంతకంతకు ముదురజొచ్చినది. విశ్వామిత్రుడు బ్రహ్మసృష్టి బ్రతిసృష్టి చేసినట్టును, అగస్త్యుడును సముద్ర మాపోశనము గొన్నట్లును, కపిలుడు దృష్టి మాత్రాన నగర పుత్రుల నటువదివేవుర భస్మరాసుల జేసినట్టును, తపోమహత్త్వములను

అందుచేత దాని నెలాగుననైన జదువవలెనని నా మనస్సువ్విళ్ళూరజొచ్చెను. మా యింట గల తాటాకుల పుస్తకములనెల్లను విప్పిచూచితినిగాని వసుచరిత్రమందు గానరాలేదు. అప్పడేమి చేయుటకును తోచనివాడనయి నా తల్లి నడుగుదునా మానుదునా యన్న సందేహముచే డోలాందోళనమానుసుడనయి, కొన్ని దినములు నాలో నేను తలపోసి, తుదకు సాహసము చేసి యొకనాడు మెల్లగా నామెను దాయబోయి వసుచరిత్రములు కొనిపెట్టుమని దీనముగా వేడితిని. అది నా పార్యపుస్తకము కాదని యెఱిగినదయి యామె నా కోరికను చెల్లింప నిరాకరించెను. ఇట్లాశాభంగము నొందినవాడనైనను అంతటితో నిరాశ చెంది యూరకుండక యేలాగునైనను వసు చరిత్రమును గొని చదువవలెనని నిశ్చయించుకొంటిని. ఎట్లు కొనగలుగుదును? అప్పడా పుస్తకము వెల నాలుగు రూపాయల యెనిమిదణాలు. నాచేత యెనిమిదణాల కంటే నెక్కువగా లేవు. నా తల్లి నడిగిన నేమియు నిచ్చు జాడ కనబడలేదు. న్యాయమార్గమున నంత విత్తము నార్జించుటకును నాకప్పడాధారము కనబడలేదు. అందుచేత నా యొద్దనున్న యెనిమిదణాలును తోడనే పుస్తక విక్రేత చేతిలో బెట్టి, తరువాత నెల నెనిమిదేసి యణాల చొప్పున ప్రతి మాసము నిచ్చుచుండు పద్ధతి మీద పుస్తకమును కొని చదవువలెనని, నాకప్పు డొక్క దురాలోచన తోచినది.



గూర్చి చదువుచున్నప్పుడెల్లను నాకు జిత్తోద్రేకము గలిగి నేనెప్పుడు తపస్సునకు బూనుదునా యెప్పుడా మహిమలను మించిన మహిమలను బొందుదునా యని తహతహ పడుచుందును. చెట్టులేని దేశములో నాముదపుచెట్టే మహా వృక్షమన బరగినట్టు మూఢులయిన నా యీడు బాలురలో నేనేమో తెలిసినవాడనయినట్టు పరిగణింపబడుచుంటిని. అందుచేత నా వెర్రి యూహల గొన్నిటి నితర బాలుర తలలకు సహితమెక్కించగలిగితిని.

ఓగిరాల జగన్నాథముగారప్పుడు నూతనముగా రచించిన సుమనో మనోరంజన ప్రబంధము నంతను మూడవ తరగతిలో జదువుకొనుచుండినప్పుడే కాగితముల మీద వ్రాసికొంటినని నా చదువరులు విన్నప్పుడు నాకు దెలుగునందు గల యభిలాషాధిక్యమును వేఱుగ చెప్పనక్కఱలేదయే తెలిసికోగలరు. ఆంధ్ర కావ్యములలో నెల్లను వసుచరిత్ర ముత్తమమైనదని పలువురు చెప్పుచు వచ్చిరి. అందుచేత దాని నెలాగుననైన జదువవలెనని నా మనస్సువ్విళ్ళూరజొచ్చెను. మా యింట గల తాటాకుల పుస్తకములనెల్లను విప్పిచూచితినిగాని వసుచరిత్రమందు గానరాలేదు. అప్పుడేమి చేయుటకును తోచనివాడనయి నా తల్లి నడుగుదునా మానుదునా యన్న సందేహముచే డోలాందోళనమానుసుడనయి, కొన్ని దినములు నాలో నేను తలపోసి, తుదకు సాహసము చేసి యొకనాడు మెల్లగా నామెను డాయబోయి వసుచరిత్రములు కొనిపెట్టుమని దీనముగా వేడితిని. అది నా పాఠ్యపుస్తకము కాదని యెఱిగినదయి యామె నా కోరికను చెల్లింప నిరాకరించెను. ఇట్లాశాభంగము నొందినవాడనైనను అంతటితో నిరాశ చెంది యూరకుండక యేలాగునైనను వసు చరిత్రమును గొని చదువవలెనని నిశ్చయించుకొంటిని. ఎట్టు కొనగలుగుదును? అప్పుడా పుస్తకము వెల నాలుగు రూపాయల యెనిమిదణాలు. నాచేత యెనిమిదణాల కంటే నెక్కువగా లేవు. నా తల్లి నడిగిన నేమియు నిచ్చు జాడ కనబడలేదు. న్యాయమార్గమున నంత విత్తము నార్జించుటకును నాకప్పుడాధారము కనబడలేదు. అందుచేత నా యొద్దనున్న యెనిమిదణాలును తోడనే పుస్తక విక్రేత చేతిలో బెట్టి, తరువాత నెల నెనిమిదేసి యణాల చొప్పున ప్రతి మాసము నిచ్చుచుండు పద్ధతి మీద పుస్తకమును కొని చదువవలెనని, నాకప్పు డొక్క దురాలోచన తోచినది. నెల నెలకు యెనిమిదేసి యణాల చొప్పున నిచ్చుచుండుటకు సహితము నాకప్పుడు శక్తి లేదు. కాబట్టి ప్రతిదినమును వేళకు భోజనము చేసి పాఠశాలకు బోవుచున్నట్లు నటించుచు నెక్కడనో కూరుచుండి సాయంకాల మింటికి వచ్చుచుండుటకును, పాఠశాల జీతము నిమిత్తమిచ్చెడి యెనిమిదణాలను పుస్తకము నిమిత్తము వ్యయపెట్టుచుండుటకును నిశ్చయించితిని. ఇట్లు చేయుట పాపకార్యమని నా యంతరాత్మ నన్ను దూషింపజొచ్చెను గాని పుస్తక పఠనాశా మహాభూతమింతలో నడ్డుపడి నాకు సహాయమయి యుద్రేకించి, తన సమ్మోహన శక్తి చేత నప్పటికి దాని నోరడచి నిద్రపుచ్చి నా దుర్బుద్ధిని ప్రోత్సాహపరచినది. పుస్తక పఠనాభిలాష నన్నువివేకిని జేయగా నేను వెంటనే పుస్తక విక్రేతయగు పందిరి మహాదేవుడను వైశ్యుని కడకు బోయి నా వాంఛను దెలిపితిని. నా యతి లాలసత్వమును జూచి కనికరించి పుస్తకము వెల పూర్ణముగా తీఱువఱకును తన పుస్తక విక్రయశాలలోనే నేను కూరుచుండి దానిని చదువుకొనుచుండునట్లు సమయ మేర్పరచి, ఆయాపణికుడు నా ప్రార్థన మంగీకరించెను. ఆ వఱకు నా యొద్దనున్న యెనిమిదణాలును నాకప్పుడు నెల జీతము కొఱకిచ్చిన యెనిమిదణాలను జేర్చి యొక రూపాయి పుస్తక విక్రయకునకిచ్చి యాతని యంగడిలోనే కూరుచుండి యతి కుతూహలముతో పుస్తకమును జదువ నారంభించితిని. నేను పాఠశాలకు బోకుండుట రెండవ నెలలోనే నా సహపాఠకుల వలన నా తల్లికి దెలిసినది. వంచనము బయలుబడక చిరకాలమెప్పుడును దాగియుండనేరదు. అప్పుడామె నన్ను మందలించి, అడిగినతోడనే సత్యము చెప్పినందుకును జీతమును గొనిపోయి మధురాహారములకయి వెచ్చపెట్టక పుస్తక విక్రయమునకు వ్యయ పెట్టినందుకు గొంత సంతోషించి, మిగత సొమ్ముతో నాకా పుస్తకమును గొనిపెట్టి, నన్ను మరల బాఠశాలకు బంపెను.

ఈ కాలమునందే నాకు నా పూర్వ విశ్వాసములు కొన్ని మాఱుట ఆరంభించుటయు సంభవించెను. నా మిత్రులగు చల్లపల్లి రంగయ్య పంతుల వారియొద్దనుండియో మఱియెవ్వరి యొద్దనుండియో కేశవ చంద్రసేనుల వారి యుపన్యాసములు కొన్ని పుచ్చుకొని చదివితిని. ఆ యుపన్యాసములు చదువుట వలన నేనావఱకు సత్యములని నమ్ముచుండిన కొన్ని విషయములను గూర్చి సందేహము కలిగెను. ఆ సమయమునందాత్మూరి లక్ష్మీనరసింహంగారు బందరు నుండి మా మండల పాఠశాలకు ద్వితీయోపాధ్యాయులుగా వచ్చిరి. వారు బ్రహ్మ సమాజ మతమునందప్పుడభినివేశము గలవారు. అందుచేత వారా మత సిద్ధాంతములను విద్యార్థుల కప్పుడప్పుడు బోధించుచుండెడివారు. ఆయన ప్రోత్సాహము వలన మాలో మేముపయుక్తము అయిన విషయములను గూర్చి వారమునకొకసారి కూడి చర్చించుటయి విద్యార్థులలో నొక సమాజము నేర్పరచుకొంటిమి. నేనుగాక నా మిత్రులగు కనపర్తి లక్ష్మయ్యగారును మఱి యిద్దరు ముగ్గురును మాత్ర మా సమాజమునకు వచ్చుచుండిరి. మే మయిదాఱుగురమును లక్ష్మీనరసింహముగారి ఇంటివద్దగాని, మా యింటి వద్ద గాని సమావేశమగుచుంటిమి. ఆ కాలమునందు నలుగురొకచోట గూడి సభ చేయుటయే గొప్ప తప్పిదముగా నుండెను. మేము వీధిలో నుండి పోవునప్పుడు మమ్ము వ్రేలితో జూపి "మీటింగువాళ్ళు వీళ్ళేనర్రో" యని మూఢులు తమలో దాము చెప్పుకొనుచు వచ్చిరి. అందుచేత మేము మా లోపల తలుపులు వేసుకొని కూరుచుండియే సభ చేసికొనెడివారము.

ఈ కాలము నాటికి నా పూర్వ విశ్వాసములు కొన్ని మార్పు చెందుచుండినట్టు చెప్పియుంటిని గదా. దయ్యములు పట్టినవన్న వారి యిండ్లకు దఱచుగా బోయి వారి చేష్టలను, నటనలను, లక్షణములను పరీక్షించుచుండుట చేతను, మంత్రవేత్తలమనువారు చేయు కుతంత్రములను, మాయలను శోధించుచుండుట చేతను భూతావేశము నందు నాకు నమ్మకము పోయినది. ఈ కాలమునందు జ్యోతిశ్శాస్త్రములోని ముహూర్త జాతక భాగములయందును, శకునములు మొదలైన వానియందును కూడా నాకు విశ్వాసము పూర్ణముగా చెడినది.

(స్వీయ చరిత్రము 1860-1870 అధ్యాయం నుండి)

★

ఈ కాలము నాటికి నా పూర్వ విశ్వాసములు కొన్ని మార్పు చెందుచుండినట్టు చెప్పియుంటిని గదా. దయ్యములు పట్టినవన్న వారి యిండ్లకు దఱచుగా బోయి వారి చేష్టలను, నటనలను, లక్షణములను పరీక్షించుచుండుట చేతను, మంత్రవేత్తలమనువారు చేయు కుతంత్రములను, మాయలను శోధించుచుండుట చేతను భూతావేశము నందు నాకు నమ్మకము పోయినది. ఈ కాలమునందు జ్యోతిశ్శాస్త్రములోని ముహూర్త జాతక భాగములయందును, శకునములు మొదలైన వానియందును కూడా నాకు విశ్వాసము పూర్ణముగా చెడినది.

కవి సమ్మేళనం

వాళ్ళకేమీ తెలియవనుకున్నాను
వాళ్ళ మాతృభాషలోనే చెప్తున్నాననుకున్నాను
అంతా నిశ్శబ్దంగా విన్నారు
శ్రద్ధగా విన్నారు
అక్కడక్కడా కొంత విసుగ్గానూ....
తీవ్రంగా ఆలోచిస్తున్నట్టే విన్నారు
చలించినట్టే విన్నారు
అప్పడప్పడు కొంత అసహనంతోనూ........
విషాద వదనులయ్యారు
విప్పారిన కాంతి నేత్రాలయ్యారు
కొత్తగా ఏదో తెలుసుకున్నట్టే వున్నారు
అంతా బాగుందన్నారు
చాలా చాలా గొప్పగా వుందన్నారు
వహ్వా !వహ్వా! అన్నారు.
నదులు ఉప్పొంగినట్టే వున్నారు
సూర్యోదయం జరిగినట్టే వున్నారు
మొడాలు చిగురులు తొడిగినట్టే వున్నారు
వసంతకాల మేఘ గర్జనలాగే వున్నారు
శషభాష్ అన్నారు
కంటిన్యూ కంటిన్యూ అన్నారు
దూసుక పో దూసుక పో అన్నారు
సన్మానం అన్నారు సత్కారం అన్నారు
సభ ముగిసింది
అంతా సర్దుకున్నారు
దిన చర్య ఏమీ మారలేదు

వాళ్ళక్కావల్సింది వీకెండ్ ఎంటర్‌టైన్‌మెంట్
వాళ్ళక్కావల్సింది టైమ్‌పాస్
క్షణం తీరికలేని బిజీలైఫ్‌కి ఒకింత రిలాక్సేషన్
గాల్లో తేలినట్టుండాలి ఫుల్ బాటిలెత్తి ఊగినట్టుండాలి
ఆలోచించమంటే భయపడ్తున్నారు
సమస్యలంటే వణికి పోతున్నారు
ప్రశ్నించమంటే హడలిపోతున్నారు
మనిషిని ప్రేమించమంటే పారిపోతున్నారు
మాకోసం మీరున్నారుగా మొదలెట్టండంటున్నారు
దు:ఖపడువారు ధన్యులు
మీరు మమ్మల్ని ఓదార్చమంటున్నారు

కష్టపడువారు ధన్యులు
మీరు మమ్ము సుఖవంతుల్ని చేయమంటున్నారు
ఆలోచించువారు ధన్యులు
మీరు మమ్మల్ని
అలసిపోకుండా హాయిగా నిద్రపుచ్చండంటున్నారు
మాక్కావాల్సిందేదో మీరివ్వండంటున్నారు
మీరు మీకోసం బతకండి
మేం మాకోసమే జీవిస్తామంటున్నారు
వాళ్ళకన్నీ తెలుసు
వాళ్ళ మాతృభాష మార్కెట్ భాష
రూపాయి శ్వాస
టెకిటీజీ మూస
స్వేచ్ఛదేముందీ.... అంగట్లో అన్నీ వున్నాయ్.....!
కవితల్లో ప్రేమించే ప్రపంచముంది
ఈ ప్రపంచం కాలి పదఘట్టనల కింద
నెత్తురోడుతోన్న
కలలు..కళలు...కవిత్వం....మానవత్వము.....
పేద కళాకారుడెవడో
రోడ్డుమీద
శిలువెక్కిన కవిని
బొమ్మ గీస్తున్నాడు
బొమ్మ చుట్టూ రూపాయలు
రూపాయలుగా జాలి కుప్పలు

-శిఖా ఆకాష్

కవిత్వమ్

గ్లోబల్ ఖడ్గం



మరక మంచిదే.......
బట్టలపైనైనా
జీవితంలోనైనా
మరక లేనిదే మనిషిని పోల్చుకోవడం కష్టం!
పండిన చెట్టుకే
రాళ్ల దెబ్బలు
జీవితం అంటే
మరక యొక్క శాశ్వత గుర్తే కదా!
కళ్ళలో నిండిన
కన్నీటి నీటి కుండలు
శరీరాన్ని ఉప్పటి సువాసన
భరితం చేస్తున్నాయి!
దేహం మొత్తం కాలిన వాసన
చితి మంట రక్తపు కాసారాలు
మొహాల మీదా యాసిడ్ దాడులు
ఇప్పడిక మా శరీరాల్ని ఎక్కడ
దాచుకోవాలి!
మేఘపు సమూహాలు
రమ్మని బలవంతం చేస్తూ

వర్షపు చినుకుల్ని అతిథిలుగా
పంపుతున్నాయి
చినుకుల్ని రాలుస్తూ
ఆకాశం గర్భస్థమైంది
మనుషులు అహాన్ని రాలుస్తూ
రాక్షసులు అవుతున్నారు!
ప్రపంచీకరణ ఎండిన డొక్కలో
బలంగా తన్నిన దున్నపోతు కాలు
నా కారం రొట్టెను గుంజుకున్న
పిచ్చికుక్క!

సంస్కారం ఒక రాచపుండు
నటనకు ఆస్కార్‌ల పంట
శరీరమంతా విదేశీ బ్రాండ్‌లతో నింపేసి
విపణి వీధుల్లో అమ్ముడు పోతున్న వైనం!
ఇపుడు మనం
అస్థిత్వ మూలాలను 'పేటెంట్' చేసి
గ్లోబల్ మనుషులుగా మారినా
నవ నాగరికపు మనుషులం!

-ఇ. వెంకటేష్

స్టఫ్డ్ ఆనియన్

కావాల్సిన పదార్థాలు

కైమా: అరకిలో, కారం: అరటీస్పూను, పసుపు: పావు టీస్పూను, అల్లం వెల్లుల్లి: ఒకటిన్నర టీ స్పూను, ఉల్లిపాయలు: ఆరు (మధ్యస్తంగా వుండాలి), 2 ఉల్లిపాయలను సన్నటి ముక్కలుగా కోయాలి, పెరుగు: అరకప్పు (బాగా గిలకొట్టాలి), కొత్తిమీర తురుము: పావుకప్పు, పచ్చిమిర్చి: 2 (పొడవుగా చీల్చాలి), గరం మసాలా: చిటికెడు, నూనె: ముప్పావు కప్పు, ఉప్పు: తగినంత.

తయారుచేసేవిధానం

ముందుగా బాణలిలో 4 టేబుల్ స్పూన్ల నూనె వేసి కాగనివ్వాలి. కైమా, ఉప్పు, కారం, పసుపు, గరంమసాలా, అల్లంవెల్లుల్లి వేసి బాగా వేయించాలి. కొద్దిగా నీళ్ల పోసి కైమా మంచి వాసన వచ్చే వరకు ఉడికించాలి. నీళ్ల కూడా ఇగిరిపోవాలి. ఉల్లిపాయల పైపొట్టు, మధ్యలో గట్టిగా వుండే పదార్థాన్ని తీసేయాలి. ఇప్పుడు ఉడికించిన కైమాను ఉల్లిపాయల్లో కూరాలి. విడిగా మరో బాణలి తీసుకొని మిగిలిన నూనె వేసి ఉల్లిముక్కలు వేసి స్టఫ్ చేయగా మిగిలిన కైమా వేయాలి. తర్వాత పెరుగు వేసి కొద్దిగా నీళ్ల పోసి ఉడికించాలి. నీళ్ల మరుగుతుండగా కైమాతో స్టఫ్ చేసిన ఉల్లిపాయల్ని అందులో వేయాలి. గ్రేవీ చిక్కబడి స్టఫ్డ్ ఉల్లిపాయలు ఉడికేవరకూ వుంచి దించేయాలి. చివరిగా కొత్తిమీర, పచ్చిమిర్చితో అలంకరించాలి. అంతే... ఘుమ ఘుమలాడే స్టఫ్డ్ ఆనియన్ సిద్ధం.



బేండీ షోర్వా

కావాల్సిన పదార్థాలు

మటన్: అరకిలో (మీడియం సైజు ముక్కలు), చింతపండు :50–70 గ్రా, బెండకాయలు: పావుకిలో, ఉల్లిపాయలు: 3 (చిన్న ముక్కలుగా కోసుకోవాలి), అల్లంవెల్లుల్లి: టీ స్పూను, కారం: టీ స్పూను, పసుపు: ముప్పావు టీ స్పూను, పెరుగు: 2 టేబుల్ స్పూన్లు (గిలకొట్టాలి), గరం మసాలా: అర టీస్పూను, కొత్తిమీర తురుము: పావు కప్పు, నూనె: ముప్పావు కప్పు, ఉప్పు: తగినంత.

తయారు చేసే విధానం

చింతపండు నానబెట్టి గుజ్జు పిండి పక్కన వుంచాలి. బెండకాయలు కాస్త పొడవు ముక్కలుగా కోయాలి. బాణలిలో నూనె వేసి బెండకాయ ముక్కలు వేసి వేయించి తీసి పక్కన వుంచాలి. అందులోనే ఉల్లిపాయ ముక్కలు వేసి బంగారు వర్ణంలోకి వచ్చే వరకూ వేయించాక అల్లం వెల్లుల్లి వేసి రెండు నిమిషాలు వేయించాలి. తర్వాత ఉప్పు, పసుపు, కారం, గరం మసాలా మటన్ ముక్కలు వేసి కాసేపు వేయించి తర్వాత సరిపడా నీళ్ల పోసి అవన్నీ ఇగిరేవరకూ ఉడికించాలి. మళ్లీ కొద్దిగా నీళ్ల పోసి ముక్క మెత్తబడే వరకూ ఉడికించాలి. చింతపండు గుజ్జు, పెరుగు, బెండకాయ ముక్కలు వేసి కొద్దిగా నీళ్ల కూడా పోసి తక్కువ మంటమీద మరో ఐదు నిమిషాలు ఉడికించి దించాలి. బేండీ షోర్వా రెడీ.



మిక్స్‌డ్ వెజిటబుల్ మటన్

కావాల్సిన పదార్థాలు

మటన్: అరకిలో (మధ్యస్తంగా వుండేలా ముక్కలు కోసుకోవాలి), అల్లంవెల్లుల్లి: టీ స్పూను, కారం: టీ స్పూను, పసుపు: ముప్పావు టీ స్పూను, బంగాళ దుంపలు: 2 (అంగుళం సైజు ముక్కలుగా కోయాలి), క్యారెట్లు: రెండు, పచ్చిబఠాణీ: 100 గ్రాములు, బీన్స్: 100 గ్రా, వంకాయలు: 4 (నాలుగు ముక్కలుగా కోసుకోవాలి), క్యాలిఫ్లవర్: 100 గ్రా (ఒకటిన్నర అంగుళాల ముక్కలుగా కోయాలి), కొత్తిమీర తురుము: కప్పు, పచ్చిమిర్చి: 2, పెరుగు: కప్పు(గిలకొట్టాలి), నిమ్మకాయలు: 2, నూనె: ఉడికించడానికి ముప్పావు కప్పు, వేయించడానికి సరిపడా, ఉప్పు: తగినంత, గరంమసాలా కోసం: షాజీరా: పావు టీస్పూను, యాలకులు: ఒకటి, లవంగాలు: 4, దాల్చిన చెక్క: పావు అంగుళం ముక్క, మిరియాలు: 15.

ఇవన్నీ కలిపి మెత్తగా పొడి చేయాలి.

తయారుచేసే విధానం

బంగాళ దుంపలు, బీన్స్, క్యారెట్లు అంగుళం సైజు ముక్కలుగా కోసుకోవాలి. బాణలిలో పావు కప్పు నూనె పోసి సగం అల్లం వెల్లుల్లి, పసుపు, కారం, ఉప్పు వేసి వేయించాలి. మటన్ ముక్కలు వేసి కొద్దిగా నీళ్ల పోసి మెత్తగా ఉడికించాలి. విడిగా మరో బాణలి తీసుకొని అందులో డీప్ ఫ్రై చేయడానికి సరిపడా నూనె పోసి ఒక్కో కూరగాయ రకాన్నీ విడివిడిగా వేయించి తీసి పక్కన వుంచాలి. ఇప్పుడు నూనెలో అరకప్పు మాత్రం వుంచి మిగతాది వంపేయాలి. బాణలిలోని నూనెలో ఉల్లిముక్కలు వేసి బాగా వేయించాలి. తర్వాత కొత్తిమీర తురుము, పచ్చిమిర్చి, మిగిలిన సగం అల్లంవెల్లుల్లి, పసుపు కారం, ఉప్పు వేయాలి. ఇప్పుడు ఉడికించిన మటన్ ముక్కలు, వేయించిన కూరగాయ ముక్కలు వేసి మరో ఐదు నిమిషాల పాటు ఉడికించాలి. తర్వాత పెరుగు వేసి తక్కువ మంట మీద పది నిమిషాలు వుడికించాలి. చివరగా గరం మసాలా చల్లి నిమ్మకాయ రసం పిండి అతిథులకు వడ్డించాలి.



జరిగినకథ:

ట్రాయ్‌కు ఉరిశిక్ష విధించారని తెలిసి కుయేన్ ఏడుస్తుంది. బాధపడుతుంది. తనను చూడాలనుకొంటుంది. అతన్ని చూడనివ్వకుండా ఒక జైలు నుంచి మరో జైలుకు మారుస్తుంటారు అధికారులు. చివరకు ఛిహోవా జైల్లో వున్నాడని తెలిసి అక్కడకు వెళుతుంది. కానీ ఆమెకు అతన్ని చూసే అవకాశం లభించదు. ఈమె ముందు నుంచే అతన్ని వ్యాన్‌లో ఎక్కించుకొని తీసుకెళతారు. అప్పుడు ట్రాయ్ కుయేన్‌ను చూచి గుర్తించి పిలుస్తాడు. అతని గొంతు కూడా కుయేన్‌కు వినిపిస్తుంది. కానీ చూచే అదృష్టమే కలగదు. వ్యాన్ వెనకే పడి గేటు వరకు పరిగెడుతుంది. అప్పుడక్కడున్న కాపలావాడు తిరిగి సాయంత్రం రమ్మంటాడు. సరిగ్గా అతను చెప్పిన సమయానికి అక్కడకు చేరుకొంటుంది. ఉరిశిక్ష పడిన వారిని చూట్టానికి వచ్చిన వారికోసం ప్రత్యేకంగా ఒక గది కేటాయిస్తారు. కుయేన్ వెళ్లేసరికి ట్రాయ్ ఆమెకోసం ఎదురుచూస్తుంటాడు. అతను ఆమెను చూచి ఎంతో సంతోషంగా తను చెప్పదలచుకొన్నదంతా చెప్పనారంభిస్తాడు. ఆమె పట్ల అతనికున్న ప్రేమను, రాత్రుళ్లు ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని... అన్నీ వివరిస్తుంటాడు. ఆ తర్వాత...

వియత్నాం వీరుడు ఎన్‌గుయెన్ వాన్‌ట్రాయ్

(పదకొండో భాగం)

కథనం: ఫాన్-థి-కుయేన్
అనువాదం: పాటూరి రామయ్య

'నీ ప్రశ్నలకు ఇలా జవాబు చెప్పేవాణ్ణి కదా! 'పని హడావుడిలో ఉన్నాను. క్షణం తీరిక లేకుండా పనిలో మునిగి పోయాను.' తప్పనిసరిగా అనుమానాలు వస్తాయి. నువ్వు చాలా మంచిదానవు. మానసికంగా నన్ను గురించి బాధపడుతున్నప్పుడు నీకు సరైన మనోనిబ్బరం కలిగించలేకపోయాను. యంత్రాంగ నిర్మాణం పూర్తయిన తర్వాత చెప్పాలనుకున్నాను. ఇదీ విషయం. ఇప్పుడు నన్ను అర్థం చేసుకున్నావు కదూ?

చేతులకు సంకెళ్ళు వేసి ఇంటికి తీసుకొచ్చినప్పుడు నన్ను గురించి నిజం తెల్సుకొని ఉంటావు.'

ట్రాయ్ ఇంకా చాలా చెప్పాడు

'అబద్ధాల కోర్లు, మోసగాళ్ళు అంటే నాకు కించిత్తయినా గిట్టదని తరచుగా నీకు చెపుతుండేవాణ్ణి. ఎంతటి చిన్న విషయాల్లో కూడా అబద్ధమాడగూడదని నీకు చెప్పాను. కాని నేను అబద్ధాలాడాను. అందుకు నేను సిగ్గుపడటం లేదు. ఎందువల్లనంటే విప్లవ కార్యక్రమం సంపూర్ణంగా విజయవంతం కావాలనేది నా ధ్యేయం. భవిష్యత్తులో సైగాన్ నగరంలో విప్లవ కార్యాచరణకు విజయవంతం కావాలనేది నా ధ్యేయం. అందుకు నీవు పూనుకున్నప్పుడు పోలీసులకు గాని, గూఢచారులకు గాని పట్టుపడ్డప్పుడు రహస్య కార్యకలాపాలు రక్షించుకునేందుకు నువ్వు కూడా అబద్ధాలు చెప్పాలి సుమా!'

ఆయనకోసమని ఒక నారింజపండు ఒలవబోయాను. నన్ను ఆపి ఇలా అన్నాడు.

'నేను తర్వాత తింటానులే. మనిద్దరం కలిసి జంటగా గడపడానికి వున్న వ్యవధి చాలా తక్కువ. నీకు చాలా విషయాలు చెప్పాలని ఉంది. నన్ను జనరల్ పోలీసు డిపార్టుమెంట్‌కు చెందిన జైలుకొట్లలోకి మార్చినపుడు నీవు నాకు చెప్పమన్న విషయాలన్నీ నా సహచరులు చెప్పారు. నీవు చాలా చైతన్యవంతమయ్యావనీ, వారి సలహాలు చురుగ్గా పాటిస్తూ వచ్చావనీ, చాలా విషయాలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నావనీ తెలియజేశారు. ఈ సంగతులన్నీ విని నేను నిజంగా చాలా సంతోషించాను.

ఇప్పటికీ జైలు నుంచి తప్పించుకొని రావడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాను. కాని అందుకు వీలుపడకుండా శత్రువు కఠిన చర్యలు తీసుకోక మానడుకదా! ఒకవేళ నాకేదైనా ఆపద సంభవించినా, నీ సాహసగత్తెలతో కలిసి విప్లవం విజయవంతం గావడానికి తీవ్రంగా కృషి చేస్తావని ఆశిస్తాను'.

ఆయన హితవు బోధించినట్లు చెపుతూనే ఉన్నాడు. ఎటువంటి భయంకరమైన ఘటనలు జరగనున్న నాకు అర్థమైంది. ఆయన జేబు రుమాలుతో నా కన్నీళ్ళు తుడిచాడు. గొంతు జీరవోయింది. గుసగుసగా చెబుతూనే ఉన్నాడు. ఇలా అన్నాడు.

'మన కామ్రేడ్స్ నిన్ను కాపాడుతూనే ఉంటారు. నువ్వు జైల్లో ఉన్నప్పుడు కళ్లారా చూశాను. నేను ఒక్కణ్ణేగాదు. విప్లవం పవిత్రమైనదిగా నమ్మినందుకు మన పెద్దలు వేలాదిగా చిత్రహింసలకు, హింసాకాండకు గురౌతున్నారు. పిడికెడు మెతుకుల కోసం బొచ్చెత్తుకొని నడివీధుల్లో తిరిగే జనం వైపు చూడు. వీళ్ళలోకి చొరవతో వెళ్ళు. ఉద్బోధించు, చైతన్యవంతం చెయ్యి. వాళ్ళు కూడా విప్లవంలో పాల్గొంటారు. విప్లవం ప్రతి ఒక్కరికీ పరమ కర్తవ్యం. ఎంతోమందిని నడుపు. ఏదో విధంగా విప్లవ కార్యకలాపాల్లో పాల్గొనడానికి ప్రయత్నించు. ముఖ్యమైన వార్తలు పదిమందికి చెప్పడమో లేక కరపత్రాలు పంచిపెట్టడం లాంటి కార్యకలాపాల్లోనైనా పాల్గొంటానికి ప్రయత్నించు'.

నేను ఇలా చెప్పాను.

'నిన్ను నమ్మకముందు భయపడేదాన్ని. విప్లవకార్యకలాపాల్లో పాల్గొంటానికి నాకెంతో సంతోషంగా, ఉత్సాహంగా ఉంది. ఇప్పుడు నీవు

నిర్బంధంలో ఉన్నావు. ఐనప్పటికీ జైల్లో నా సహచారిణుల మాదిరి విప్లవ కార్యకలాపాల్లో పాల్గొనేందుకు సదవకాశం కలిగింది'.

ఆయన మళ్ళీ ఇలా అన్నాడు.

'యాంకీలు ఉత్తర వియత్నాంపై బాంబులు వేశారు. వేయలేదూ?'

'అవును'

'ఎన్నిసార్లు?'

'ఒక్కసారి మాత్రమే' (ఉత్తర వియత్నాం మీద అమెరికా తన తొలి విమానదాడి జరిపింది 1964 ఆగస్టు 5వ తేదీన)

'శత్రు విమానాలను మన ప్రజలు నేలకూల్చేయలేదా?'

'మనకేమైనా నష్టం సంభవించిందా?'

'చాలా కొద్దిగా మాత్రమే. కోస్తా ప్రాంతంలో కొన్ని గ్రామాలు నష్టపడ్డాయి.

'ఊహూ!' అంటూ తలూపాడు. ముఖంలో సంతోషం తొణికిసలాడింది. ఇలా అన్నాడు.

'అమెరికా వాడు ఉత్తర వియత్నాంపై దాడికి తలపడితే మసైపోతాడు. మళ్ళీ వాళ్ళు పెక్కు విమాన దాడులు జరిపితే ఈసారి నన్ను చూడ్డానికి వచ్చినపుడు మరిచిపోకుండా నాకు చెప్తావు కదూ?'

మా మిత్రుల విషయం ప్రస్తావించి ఇలా అన్నాడు.

'నువ్వు మన బంధువులను చూడటం తటస్థపడితే నన్ను క్షమించమని చెప్పు. అందరూ మన పెళ్ళికి వచ్చారు. కానీ నేను మాత్రం వాళ్ళను చూడ్డానికి వెళ్ళలేకపోయాను. మీ తల్లిగారు చాలా దుఃఖిస్తోంది కదా?'

మా సంభాషణలకు అంతరాయం కలిగించాడు ఒక పోలీసువాడు. టైం అయిపోయిందని అరిచాడు. ట్రాయ్ లేచి నిలబడ్డానికి సహాయపడ్డాను. నేను మళ్ళీ ఆయన్ను చూడలేనేమోనన్న బాధ ఆయన్ను వేధిస్తోంది. నేను చివరిసారిగా ఒక ప్రశ్న అడగటానికి ధైర్యం చేశాను.

'నేను మళ్ళీ నిన్ను చూడగలనా?'

ఆయన తన చేతుల్లోకి తీసుకొని కౌగలించుకున్నాడు. ముద్దు పెట్టుకున్నాడు. ఆయన చెక్కిళ్ళను నా కన్నీళ్ళు తడిపివేశాయి.

నాలోకి చూచి ఇలా అన్నాడు :

'మళ్ళీ మనం ఒకసారి కలుసుకోవచ్చు. నమ్ముపూ!'

నా చేతులు ఆయన భుజాలను పెనవేసుకునే ఉన్నాయి. అలా నెమ్మదిగా నా తలను నిమిరాడు. చేతివేళ్ళు నా తల వెంట్రుకల్లోకి దూర్చి చిక్కు తీస్తూ ఇలా అన్నాడు :

'నీ జైలు సహచారిణులతో కలిసి జీవించడానికి ప్రయత్నించు, కష్టాలు అధిగమించడం నేర్చుకో, సంతోషంగా ఉండు'

గది అవతలవైపు వరకు పట్టుకొని నడిపించుకు వెళ్ళాను. అక్కడ నుంచి ఆయన సహచరులు పైకి వెళ్ళేందుకు సహాయపడ్డారు. వాళ్ళు నా కంటికి కనబడేవరకు చూస్తూ ఉండిపోయాను. ఆ తర్వాత అక్కడ నుండి తిరుగుముఖం పట్టాను.

మళ్ళీ ట్రాయ్‌ని చూసేందుకు ఆగస్టు 30వ తేదీ ఎప్పుడు వస్తుందా అని వెయికళ్ళతో ఎదురు చూశాను. ఆయన్ను దర్శనం చేసుకొనే చివరి అవకాశం అదేనేమో! ఆయన కోసం అవసరమైన అన్ని వస్తువులతో బాటు తినుబండారాలు సమకూర్చి పెట్టాను. బట్టల మీద, సంచి మీద పేర్లను అందంగా కుట్టిన ఎంబ్రాయిడరీ గురించి జైల్లో నా సహచారిణులు నేర్పిన పాఠాలన్నీ

ఇప్పటికీ జైలు నుంచి తప్పించుకొని రావడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాను. కాని అందుకు వీలుపడకుండా శత్రువు కఠిన చర్యలు తీసుకోక మానడుకదా! ఒకవేళ నాకేదైనా ఆపద సంభవించినా, నీ సాహసగత్తెలతో కలిసి విప్లవం విజయవంతం గావడానికి తీవ్రంగా కృషి చేస్తావని ఆశిస్తాను'.

జ్ఞాపకం వచ్చాయి. నేను ఎంబ్రాయిడరీ అల్లిన ఒక జేబు రుమాలు వుంది. అది నాకెంతో ఇష్టం. అందంగా ఎంబ్రాయిడరీ అల్లగలిగానంటే ట్రాయ్ నిజంగా అమితానందంతో ఆశ్చర్యచకితుడైపోతాడు. నేను అల్లానంటే నమ్మలేక పోతాడేమో!

గుడ్డముక్కలను అంచులు మడిచి కుట్టేందుకు మా అమ్మగారి కుట్టుమిషను ఉపయోగించేదాన్ని. అలాంటి సందర్భాలలో అమ్మగారింటికి వెళ్తుండేదాన్ని. మా చెల్లి నాన్నగారికి ఈ గీతాన్ని చదివి వినిపించింది.

భయంకర కష్టాలు
నష్టాలు
పెనవేసినా
పెనుతుపాను
అడ్డుకొనినా
నాహృది నీకోసమే
పరితపించు!
ప్రమాదాల నధిగమించి
మనదేశం పునరైక్యమౌ
శుభ సమయమ్మున
విజయుడవై
ఏ తెంచెదవని
ఆకాంక్షించెద!

వింటున్న నాన్నగారు దుఃఖిస్తూ ఇలా అన్నాడు :

"అయ్యో దైవమా! నీ భర్తకు మరణశిక్ష విధించారు. పోలీసులు క్రూరంగా వెంటాడుతున్నారు. నీవు వాళ్ళ చేత చిక్కినట్లయితే చచ్చిందాకా కొడ్తారు."

నేనిలా అన్నాను.

'భయపడవద్దు నాన్నా! చూడు అది ఆయన కోసమే తెచ్చాను.'

అది ఆగస్టు 30వ తేదీ ఉదయం. ఛిహోవా జైలువద్దకు వెళ్ళాను. వెంటనే లోపలికి వెళ్ళనివ్వలేదు. ఆఫీసు ఇన్‌ఛార్జి నావైపు వేలు చూపిస్తూ అన్నాడు.

'యన్‌గుయెన్ వాన్‌ట్రాయ్‌ని నీవు చూడ్డానికి వీల్లేదని ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకుముందు మీరిద్దరూ కలిసి ఇక్కడ ఏమి మాట్లాడుకున్నారో అదంతా రచ్చకెక్కి కలకలం సృష్టించింది. ఈ ప్రచారం ఆందోళనకు అవకాశం కలిగించింది. అతనితో ఏమి చెప్పావు?'

'ఆయన ఆరోగ్యం గురించి అడిగాను. ఇంటి విషయాలు తప్ప ఇతర విషయాలేమీ నేను చెప్పలేదు.'

'నువ్వు ఇలా రాకూడదని చాలాసార్లు చెప్పాను. ఇది ఉన్నతాధికార్ల అజ్ఞ' అని అతడు ఖండితంగా చెప్పేశాడు.

నేను ప్రాధేయపడ్డాను. బతిమిలాడాను. ఏమీ ఉపయోగపడలేదు. చివరికి నేను తీసుకెళ్ళిన భోజనం, పండ్లు వగైరాకూడా ట్రాయ్‌కిచ్చేందుకు నిరాకరించారు. జైలు గేటు దగ్గర శ్రీమతి యం. ను కలుసుకొన్నాను. నన్ను చూడ్డంతోనే ఆమె కన్నీళ్ళు కార్చింది.

'నీ భర్తకు మరణశిక్ష విధించారు కదూ!'

'అవును'

'అతణ్ణి చూడ్డానికి వచ్చావు కాని, అనుమతి నిరాకరించారు.'

'అవును. నన్ను లోపలికి పోనివ్వలేదు.'

భోజనం, పండ్లు వగైరా ఆయనకు చేరవేయడానికి ఆమె అంగీకరించింది.

తర్వాతైనా ఆయన్ను చూడ్డానికి అనుమతి పత్రం సంపాదించేందుకు ఒక చిట్కా చెప్పింది.

ఇది నాకు చాలా అదృష్టం. ఆమె కుమార్తె ఇటీవలనే ఛోక్వాన్ ఆసుపత్రి నుండి ఛిహోవా జైలుకు మార్చబడింది. కుమార్తె కోసం ఒక జైలు నుంచి మరో జైలుకు వస్తూ పోతూ వుండటం మూలంగా పోలీసులందరికీ చాలా పరిచయమైందామె. ఆ ముష్కరుల్ని ఎలా మస్కా కొట్టాలో ఆమెకు బాగా తెలుసు. ఆ విషయంలో బాగా ఆరితేరింది కూడా.

(మిగతా భాగం వచ్చేవారం)

ప్లాటినం మెరుపుల్...

ప్లాటినం ... అత్యంత అరుదైన, ఖరీదైన లోహం. వెండివెన్నెల సౌందర్యం...సాటిలేని దృఢత్వం దాని సొంతం. ప్రేమికులకు, సంపన్నులకు.... మరీ ముఖ్యంగా పాశ్చాత్యులకు అత్యంత ప్రీతి పాత్రం. ప్రియ నేస్తం. అయితే...మన భారతీయులకు మాత్రం పుత్తడి వెలుగులంటేనే ప్రేమ. 'తెల్లగా ఎలా తెలా వుండే ప్లాటినంలో ఏముంది? అసలు వారికా శ్వేత వర్ణపు లోహంమీద అంత మక్కువెందుకో?' అనుకుంటాం. మిలమిలా మెరిసే పసిడి కాంతుల ముందు ప్లాటినం వెలవెలపోతుంది కూడా. ఐనా సరే...విదేశీయుల ఓటు ప్లాటినంకే.

కొందరి దృష్టిలో ఉంగరం తొడిగితే సగం పెళ్లయిపోయినట్టే. ఇది యూరోపియన్ల సంప్రదాయం కూడా. మనం కూడా వారినే అనుకరిస్తున్నాం. జీవితకాలం కలిసి వుండే బంధానికి గుర్తుగా ప్లాటినంతో చేసిన ఉంగరాలు మార్చుకుంటారు. ఇంతేకాదండోయ్! 'నేను నిన్ను ఎప్పటికీ ప్రేమిస్తూనే వుంటాను' అని చెప్పడానికి కూడా ప్లాటినం ఉంగరాన్ని బహూకరిస్తుంటారు. ఎందుకంటే ప్లాటినం చాలా దృఢమైన లోహం. వంగడం, విరగడం వంటివి వుండవు. తమ ప్రేమ ప్లాటినంలా ఎప్పటికీ చెరగకుండా వుంటుందని చెప్పడానికే ఆ ఉంగరాలు ఇస్తుంటారు. వీటిని హాలీవుడ్ ప్రముఖులే కాక బాలీవుడ్ సెలబ్రిటీలు కూడా ఎంతో ఇష్టపడుతుంటారు. గ్వానెత్ పాల్ట్రోవ్, కేథరీన్ జెటాజోన్స్, మెహర్ జెసియా, జూలియా రాబర్ట్స్, జెన్నిఫర్ లోపెజ్ ... వంటి హాలీవుడ్ తారలకు ప్లాటినం అంటే మక్కువ. మన దేశంలో కూడా ప్లాటినం ప్రియులకేం కొదవు లేదు. కార్పొరేట్ మహిళ నీతా అంబానీ, రాజ్‌కపూర్ కూతురు రీతూ నందా వంటి వారూ ప్లాటినం ప్రియులే. 14, 18 క్యారెట్ల బంగారంతో కలిసి ప్లాటినం నగల్ని ధరించడం ప్రస్తుతం ఫ్యాషన్‌గా తయారైంది.

వజ్రం...ప్లాటినంలో పదిలం

పాశ్చాత్యులు ప్లాటినంను ఇష్టపడతారని చెప్పుకున్నాం కదా. ప్లాటినంకేమో వజ్రాలంటే ఇష్టం. ప్లాటినంలో పొదిగిన వజ్రపు మెరుపు ఎప్పటికీ మాయదు. ఎంత వేడినయినా తట్టుకొని ఎలాంటి రసాయనాల తాకిడినైనా తట్టుకోగల దృఢత్వం ప్లాటినం సొంతం. ఒక జీవితకాలంపాటు వజ్రానికి కవచంలా వుంటూ కాపాడుతుంటుంది. అందుకే వజ్రం ప్లాటినంలోనే పదిలం.

అదిరె అదిరె...ధర అదిరె

ప్లాటినం ధరను అందుకోవడం చిన్న విషయం కాదు. బంగారం కంటే ఖరీదైనది. అపురూపమైనది. ఎంత అరుదైనదంటే... ప్రపంచంలో ఏటా 3,300 టన్నుల బంగారం లభ్యమౌతుంటే...ప్లాటినం మాత్రం 100 టన్నులే అందుబాటుకొస్తుంది. దక్షిణ ఆఫ్రికా, రష్యాల్లో అధికంగా లభిస్తుంది. కొలంబియా, ఒంటారియో, ఉరల్ పర్వతాలు, కొన్ని తూర్పు అమెరికా రాష్ట్రాల్లోనూ లభించినా .... స్వల్పంగానే. పది టన్నుల ముడి లోహం నుంచి కేవలం ఒక ఔన్సు (28 గ్రాములు) ప్లాటినం మాత్రమే తీయగలం. అంటే చిన్ని ఉంగరం తయారు చేయించుకోవాలన్నా కనీసం రెండు టన్నుల ముడి లోహాన్ని శుద్ధి చేయాలన్నమాట. అందుకే అది అంత ఖరీదైన లోహంగా మారింది.

కొనడం ఎలా?

ప్లాటినం నగల మీద 950plat, 900 plat అని వుంటుంది. అంటే 95, 90 శాతం స్వచ్ఛమైనవన్నమాట. 85 శాతం స్వచ్ఛమైనవీ వుంటాయి. కాకపోతే తక్కువ. వజ్రాల నగలు కొనాలీ అనుకొంటే ఖరీదెక్కువైనా ప్లాటినంతో చేసినవే మంచిది. బంగారు నగల మాదిరిగానే వాటినీ పాలిష్ చేయొచ్చు. జ్యూవెలరీ క్లీనర్‌ని మెత్తని బట్టకు అద్ది ఆ పనిని మనమే సొంతంగా చేయొచ్చు. రత్నాలు మరీ ఎక్కువగా పొదిగితే మాత్రం నగల షాపుల్లో చేయిస్తేనే మంచిది.

కొన్ని విశేషాలు...

దక్షిణ అమెరికన్లు మొదట ప్లాటినంను గుర్తించారంటారు. ప్లాటినం, బంగారం కలిపిన ఆభరణాలను ముఖ్యంగా ముక్కు బేసరలు పెట్టుకునేవారట. తర్వాత స్పెయిన్‌వాసులు ఈక్వెడార్ నదుల్లో దొరికిన తెల్లబంగారం నిక్షేపాల్ని గుర్తించి ప్లాటినా అని పిలిచారు. అంటే దీన్ని మలినం కలిసిన వెండిగా భావించారట. 19వ శతాబ్దంలో కింబర్లీలో వజ్రనిక్షేపాలు బయటపడడంతో ఈ రెండింటి కలయికతో కొత్తరకం ఆభరణాల తయారీ ప్రారంభమైంది. 2వ ప్రపంచ యుద్ధ సమయంలో రక్షణ కవచాలకోసం పెద్దమొత్తంలో ప్లాటినం అవసరం కావడంతో ప్లాటినం ఆభరణాల తయారీపై నిషేధం విధించారు. రాణి ఎలిజబెత్ కిరీటంలో కోహినూర్ వజ్రం కూడా ప్లాటినంలోనే ఒదిగి వుంది. అరుదైన లోహమే అయినప్పటికీ దీన్ని మొదట ఎందుకు ఉపయోగించారో తెల్సా. లివింగ్ రూమ్‌లో అమర్చే ఫర్నిచర్‌కి ఉపయోగించారు. తర్వాతే దాని అసలు విలువ, ప్రయోజనం తెల్సుకొన్నారు. అంతేకాదండోయ్! క్యాన్సర్, హృద్రోగాల ... వంటి వ్యాధుల చికిత్సలోనూ ప్లాటినంను వాడుతున్నారు. ఒక గ్రాము ప్లాటినంను 2 కిలోమీటర్ల పొడవైన వైరులా సాగదీయవచ్చు. దీన్ని కరిగించడం చాలా చాలా కష్టం. స్వచ్ఛమైన ప్లాటినం కరగాలంటే 1,768 సెల్సియస్ డిగ్రీల ఉష్ణోగ్రత అవసరం. అదే బంగారం 1064 డిగ్రీల వద్దా, వెండి 961.93 సెల్సియస్ డిగ్రీల ఉష్ణోగ్రత వద్దా కరుగుతాయి.

★

అతి పెద్ద చాక్లెట్



వావ్ ఎంత పెద్ద చాక్లెట్టో...!? దీన్ని చూస్తుంటే పిల్లలకే కాదు పెద్దలకూ నోరూరిపోతుంది. అందులో ఒక్క ముక్క తుంచుకొని తినడానికి ఎంత సేపు పడుతుందో కదా! అనిపిస్తుంది. ఇంతకీ ఈ భారీ చాక్లెట్‌ను రూపొందించింది ఎవరనుకొంటున్నారు? ఓ బుల్లి దేశం. అర్మీనియా. చాక్లెట్ల తయారీకి ప్రసిద్ధిగాంచిన స్విట్జర్లాండ్, బెల్జియం ఎప్పుడూ వార్తలకెక్కుతుంటాయి. చిన్నదేశమైనా పెద్ద చాక్లెట్ తయారుచేసి టీవీల్లోను, పత్రికల్లోను పెద్ద చోటు సంపాదించాలనుకొంది అర్మీనియా. సాధించింది. చూడండి! భారీ చాక్లెట్ చుట్టూ ఎంతమంది వీడియోలు, కెమెరాలు పట్టుకొని నిలబడ్డారో! అర్మీనియా రాజధానిలో ఈ దృశ్యం చోటు చేసుకొంది. గ్రాండ్ క్యాండీ ఫ్యాక్టరీ వారు తమ సంస్థ స్థాపించి 10 ఏళ్లయిన సందర్భంగా తీయని వేడుక చేసుకోవాలనుకొన్నారు. ప్రణాళిక రచించారు. అమలు చేశారు. ఇంతకీ దీని బరువెంతో తెల్సా! 4400 కిలోగ్రాములు. 224 అంగుళాల పొడవు, 110 అంగుళాల వెడల్పు, 10 అంగుళాల మందం వుండే చాక్లెట్. ఘనా నుంచి తెప్పించిన కోకోబీన్స్‌తో దీన్ని తయారుచేశారు. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద చాక్లెట్ తయారుచేసిన దేశంగా ఇటలీ 2007లో రికార్డు సృష్టించింది. ఇప్పుడు అర్మీనియా ఆ రికార్డును బద్దలు కొట్టింది మరి.

పతాకమే...!

ప్రతి సంవత్సరం సిడ్నీలో ఫుడ్ ఫెస్టివల్ జరుపుతుంటారు. దీనికి అంతర్జాతీయంగా వేలాది వంటగాళ్లు వస్తుంటారు. రావడమే కాదండోయ్ తాము చేసిన వంటకాలను రుచి కూడా చూయిస్తుంటారు. అయితే నిర్వాహకులకు ఈసారి ఓ సరికొత్త ఉపాయం తట్టింది. అదేంటంటే... ఫెస్టివల్‌లో పాల్గొనే దేశాల పతాకాలను తయారుచేసి ప్రదర్శించాలనుకొన్నారు. అందులో ఒకదాన్ని ఇక్కడ మీ ముందుంచాం. నిమ్మకాయలు, చీజ్, నేరేడుపండుతో నోరూరిస్తోంది కదూ.



తెల్సా!



వారెవా... ఏం ఎత్తు!

ఎత్తు 7 అడుగుల 8.33 అంగుళాలు. పేరు ఐగోర్. అమెరికాలోకెల్లా పొడవాటి వ్యక్తిగా గిన్నిస్ రికార్డులకెక్కాడు. అతను వాడే ప్రతిదీ ప్రత్యేకంగానే వుంటుంది. బట్టలు, చెప్పులు... ఒకటేంటి అన్నీ. చెప్పుల సైజు ఎంతో తెల్సా! 24 ...10ఇ సైజు. ఇరవైఏళ్ల కిందట అంటే ఐగోర్ ఏడేళ్ల పిల్లవాడిగా వున్నప్పుడు ఉక్రెయిన్ నుంచి అమెరికా వచ్చిందా కుటుంబం. ఫొటోలు తీయడానికి ఎగరక్కర్లేదు. లైట్లు మాడిపోతే మార్చడానికి కుర్చీలు, బల్లలు అవసరం లేదు. జామకాయలు కోయడానికి చెట్టు ఎక్కనవసరం లేదు. అన్నీ చేత్తోనే అందుకోవచ్చు. అదే అతగాడి ప్రత్యేకత. కాకపోతే ఇబ్బందులూ వున్నాయండోయ్. తన సైజు చెప్పులు గబుక్కున దొరికి చావవు. వాకిట్లోంచి వెళ్లాలన్నా...రావాలన్నా...తల వంచుకొని మరీ రావాలి. పోవాలి. ఇలాంటివి చాలా చాలానే వున్నాయిలే. అవన్నీ చెప్పుకోడానికి కూడా ఇబ్బందే.

ఎత్తయిన గోడ!

మనకు తెలిసి గోడంటే గోడే. అది ఒక ఇంటికో, కార్యాలయానికో, మరోదానికో సరిహద్దుగా వుంటుంది. ఇళ్లమధ్య వున్న గోడను అప్పుడప్పుడు పిల్లలు ఎక్కుతుంటారు. అంతకుమించి మరో విషయం తెలీదు మనకు. ఇదిగో ఇక్కడ వున్న గోడను చూశారా! అది సరిగ్గా 121 అడుగుల ఎత్తు వుంది. తమాషా ఏంటంటే దీన్ని ఎవరైనా ఎక్కొచ్చు. దిగొచ్చు. ఆ ఏర్పాట్లన్నీ వున్నాయి. ప్రపంచంలోకెల్లా ఎక్కిదిగే సౌకర్యం వున్న ఎత్తయిన గోడ ఇదేనేమో! ఇంతకీ ఇలాంటి గోడను కట్టాలన్న ఐడియా ఎవరికొచ్చింది చెప్మా!



వెండి తెరపై కొనసాగింపు కథల కోలాహలం

ఈ మధ్య విడుదలైన తెలుగు చిత్రం 'రక్తచరిత్ర'ది ఓ సరికొత్త రికార్డు. తెలుగు దర్శకుడు రూపొందించగా, రెండు భాగాలుగా విడుదలైన తొలి సినిమా ఇదే! ఇలా 'టూ పార్ట్ మూవీ'ల సంస్కృతికి ఇది తెర తీసింది. పరిటాల రవి, మద్దెలచెరువు సూరి పాత్రల ఆధారంగా తీసిన ఈ రెండు భాగాల సినిమాలో మొదటి భాగం ఒక పాత్ర కథను చెబితే, రెండో భాగం రెండో పాత్ర చుట్టూ తిరుగుతూ, తదుపరి కథను చూపెట్టింది. సాంకేతికంగా చెప్పాలంటే వీటిని 'సిరీస్' సినిమాలుగా పేర్కొనవచ్చు. అంటే, ఒక సినిమా విడుదలయ్యాక, కొద్ది రోజులు, నెలల తేడాతోనే ఆ కథకు కొనసాగింపుగా, అవే పాత్రలతో మొదటి సినిమాకు రెండో భాగంగా వచ్చే సినిమాలన్న మాట!



- రెంటాల జూనియర్

హాలీవుడ్‌లోని 'హ్యారీపోటర్' సిరీస్‌లో తాజా చిత్రం 'హ్యారీపోటర్ అండ్ ది డెత్‌లీ హాలోస్' సైతం రెండు భాగాలుగా తయారైంది. డేవిడ్ యేట్స్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం మొదటి భాగం నవంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. ఇక, రెండో భాగాన్ని వచ్చే 2011 జూలై 11న విడుదల చేయాలని భావిస్తున్నారు. ఇక, వార్నర్ బ్రదర్స్ సంస్థ పీటర్ జాక్సన్ దర్శకత్వంలో నిర్మిస్తున్న 3డి చిత్రం 'ది హాబిట్' సైతం రెండు భాగాలుగా తయారవుతోంది. అందులో తొలి భాగం వచ్చే 2011 ఫిబ్రవరిలో జనం ముందుకు రానుంది.

ఇలాంటి హాలీవుడ్ ప్రయోగాలు భారతీయ సినిమాకు కూడా ఇప్పుడు మరింత ప్రేరణనిస్తున్నాయి. నిజానికి, భారతీయ హిందీ సినిమాపై మూకీల రోజుల నుంచి పాశ్చాత్య సినిమాల ప్రభావం ఉంది. మన ప్రాంతీయ భాషా చిత్ర పరిశ్రమలేమో తమకు పెద్దన్న లాంటి బొంబాయి, కలకత్తా చిత్ర పరిశ్రమల నుంచి స్ఫూర్తి పొందాయి. తాజాగా మన దగ్గర కూడా గణనీయంగా వస్తున్న ఈ సీక్వెల్ సినిమాలు, సిరీస్ సినిమాలకు కూడా మూలం ఆ ప్రేరణలే అని చెప్పవచ్చు.



మూకీల రోజుల నుంచి...

నిజానికి ఇప్పుడే కాదు, మూకీల రోజుల్లో సైతం పాశ్చాత్య దేశాల్లో ఈ రకమైన సిరీస్ చిత్రాలు ఉండేవి. ఒక కథనో, నవలనో మూడు, నాలుగు భాగాల సినిమాగా మలచడం, ఒక్కో భాగం చొప్పున జనం ముందుకు తీసుకురావడం ఆ రోజుల్లోనే ఉంది. "1920 - '30ల మూకీ చిత్రాల రోజుల్లో విదేశాల నుంచి మనం ఎక్కువగా సినిమాలు దిగుమతి చేసుకొనేవాళ్ళం. అప్పట్లో ఇలా సినిమాలు కొన్ని భాగాల 'సిరీస్'గా వచ్చేవి. వాటిని 'సీరియల్స్' అనేవాళ్ళు. మా చిన్నతనంలో తెలుగునాట గుడివాడ లాంటి చోట్ల అలాంటి మూకీలు ఎన్నో చూశాం" అని తొలి తరం సినీ పాత్రికేయులు మద్దాలి సత్యనారాయణ శర్మ చెప్పారు. "జాన్ వీజ్‌మన్ నటించిన 'టార్జాన్' లాంటి మూడేసి భాగాల పాశ్చాత్య మూకీ చిత్రాలను సీరియల్స్‌గా ఒక్కో పార్టు వంతున ప్రదర్శించేవారు. అన్ని భాగాల సీరియల్‌కూ కలిపి హాలు వాళ్ళు ఒకేసారి టికెట్ ఇచ్చేవారు. మూడు పార్టుల సినిమా అయితే, మూడు టికెట్లుండే కార్డును ఒకేసారి అమ్మేసేవారు. మూడేసి రోజులకు ఒక్కో పార్టు వంతున ప్రదర్శించేవారు. ఒక్కో పార్టు చూడడానికి వెళ్ళినప్పుడల్లా గేటు వద్ద ఆ కార్డు మీద పంచ్ చేసేవారు" అని శర్మ తన చిన్నప్పటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ రకం సిరీస్ / సీరియల్ చిత్రాలు అప్పటి సైలెంట్ పిక్చర్స్ నుంచి ఇప్పటి 'హ్యారీపోటర్' సిరీస్ దాకా హాలీవుడ్‌లో కొనసాగుతూనే ఉన్నాయి. నిన్న మొన్నటి 'సూపర్‌మ్యాన్', 'స్పైడర్‌మ్యాన్', 'మ్యాట్రిక్స్', 'లార్డ్ ఆఫ్ ది రింగ్స్'ల మొదలు నేటి 'నార్నియా' వరకు ఒక్కో సిరీస్‌లో అనేక భాగాల చిత్రాలు వచ్చాయి. ప్రపంచ సినీ ప్రేమికులను అలరించాయి. రెండు భాగాలు, మూడు భాగాల 'స్పైడర్ మ్యాన్' సిరీస్ మొదలు ఏడెనిమిది భాగాల 'హ్యారీపోటర్' చిత్ర సిరీస్ దాకా చాలా భాగం చిత్రాలు ఈ మధ్య తెలుగులోకి కూడా అనువాదమై, ఆదరణ పొందాయి.

వాస్తవానికి, 'రక్తచరిత్ర'ను రెండు భాగాలుగా తీయాలని రామ్‌గోపాల్ వర్మ కూడా అనుకున్నట్లు లేరు. మొత్తం సినిమా అంతా ఏకబిగిన ఆయన చిత్రీకరించారు. తీరా సినిమా నిడివి పెద్దదై, వ్యవధి నాలుగున్నర గంటలు దాటేసరికి ఆయనకు కొత్త ఆలోచన వచ్చింది. దాన్ని ఒక్క సినిమాగా కుదించే బదులు, అందరిలో ఆసక్తి ఉన్న ఈ సినిమాను రెండు భాగాలుగా విభజించి, విడివిడిగా విడుదల చేస్తే, లాభసాటిగా ఉంటుందని భావించారు. అలా, అనుకోకుండా ఓ కొత్త ప్రయోగానికి నాంది పలికారు.

తెలుగునాట సీక్వెల్ చిత్రాలు

ఒక కథ కానీ, కథలోని పాత్రలు కానీ తెరపైకి వచ్చాక, విశేష ప్రేక్షకాదరణ పొందితే, దర్శక - నిర్మాతల్లో అది సహజంగానే కొత్త ఆశలు రేపుతుంది. దాంతో, ప్రాచుర్యం పొందిన ఆ కథకూ, కథలోని పాత్రలకూ పొడిగింపుగా మరికొన్ని సంఘటనలను అల్లుకుంటారు. ఆ పొడిగింపు కథతో కొత్త సంఘటనలు, సన్నివేశాల ఆధారంగా తెర మీదకు వచ్చే కొత్త సినిమాను 'సీక్వెల్' అని చెప్పుకోవచ్చు. మొన్నటి సూపర్ హిట్ రజనీకాంత్ 'చంద్రముఖి'కి కొనసాగింపుగా ఇప్పుడు వస్తున్న వెంకటేష్ 'నాగవల్లి' ఈ సీక్వెల్ సినిమాలకు తాజా ఉదాహరణ.

నిజానికి, సీక్వెల్ సినిమాలు కూడా తెలుగు చిత్రసీమకు కొత్తేమీ కాదు. ఒక్కసారి గతంలోకి వెళితే - డబ్బింగ్ చిత్రాల రూపంలో కానీ, నేరు తెలుగు చిత్రాల రూపంలో కానీ తెలుగులో సీక్వెల్ సినిమాలు చాలానే వచ్చాయి. విశేష ప్రాచుర్యం పొందిన డబ్బింగ్ చిత్రాలు 'జింబో' (1959), 'జింబో

నగర ప్రవేశం' (1960) అప్పట్లో వచ్చిన సీక్వెల్ సినిమాలే! ఇక, ఏయన్నార్ నటించిన 'దేవదాసు' చిత్ర కథకు కొనసాగింపుగా, ఆ పాత్రలతో, అదే హీరోతో దర్శకుడు దాసరి రూపొందించిన 'దేవదాసు మళ్ళీ పుట్టాడు' (1978) చిత్రం కూడా సీక్వెలే!

నేరు తెలుగు చిత్రాల్లో 1990లలో వచ్చిన 'మనీ' - 'మనీ మనీ' ఇటీవలి 'గాయం' - 'గాయం 2'లలో మొదటి సినిమాకు రెండోవి సీక్వెల్లే! అదే విధంగా హిందీ 'మున్నాభాయ్ ఎం.బి.బి.ఎస్', 'లగే రహో మున్నాభాయ్'కు తెలుగు పునర్నిర్మాణ రూపాలుగా 'శంకర్‌దాదా ఎం.బి.బి.ఎస్', 'శంకర్‌దాదా జిందాబాద్' వచ్చాయి. అయితే, అల్లు అర్జున్ నటించిన హిట్ సినిమా 'ఆర్య'కు పాత్రలతో సంబంధం లేకుండా ఒక్క టైటిల్‌లో మాత్రమే సీక్వెల్‌గా 'ఆర్య-2' వచ్చింది. అలాగే 'వినాయకుడు' చిత్రంలోని ప్రధాన పాత్రను, టైటిల్‌ను మాత్రం కొనసాగిస్తూ, వేరే కథతో 'విలేజ్‌లో వినాయకుడు' చిత్రం సీక్వెల్ కాని సీక్వెల్‌గా వచ్చింది.

హిందీలోనే ఇవి ఎక్కువ

ఇక, హిందీ చలనచిత్ర పరిశ్రమలో ఇటీవల ఇలాంటి చిత్రాలు చాలానే వస్తున్నాయి. హిందీలో ఒక కథతో ఒక సినిమా హిట్ కాగానే, అదే దర్శక - నిర్మాతలు అవే ప్రధాన పాత్రలతో, సీక్వెల్ సినిమాలు చేయడం చాలా రోజులుగా చూస్తున్నదే. రామ్ గోపాల్ వర్మ 'సర్కార్'కు 'సర్కార్‌రాజ్', 'హేరా ఫేరీ'కి 'ఫిర్ హేరా ఫేరీ', 'ధూమ్'కి 'ధూమ్-2', 'గోల్‌మాల్'కు 'గోల్‌మాల్ రిటర్న్స్', దానికి సీక్వెల్‌గా తాజాగా 'గోల్‌మాల్-3' తెర మీదకు తరలివచ్చాయి. హిందీలో షారుఖ్ ఖాన్‌తో 'ధూమ్-3' లాంటి మరిన్ని సీక్వెల్స్ సిద్ధమవుతున్నాయి.

తెలుగులో కూడా శివనాగేశ్వరరావు దర్శకత్వంలోని 'మనీ' (1993), 'మనీ..మనీ' (1995)లకు కొనసాగింపుగా ఇటీవల జె.డి. చక్రవర్తి దర్శకత్వంలో 'మనీ...మనీ...మోర్ మనీ' మొదలైంది. అలాగే, చిరంజీవి నటించిన 'జగదేక వీరుడు - అతిలోక సుందరి' (1990) కథలోని అనంతర పరిణామాలతో సీక్వెల్‌ను నిర్మించాలనే ఆలోచన కూడా దర్శక, నిర్మాతలు, రచయితల మదిలో జోరుగానే తిరుగుతోంది.

విచిత్రం ఏమిటంటే హిందీ చిత్ర సీమలో ఇలాంటి కొనసాగింపు చిత్రాలు సైతం విజయం సాధిస్తుంటే, తెలుగులో మటుకు సీక్వెల్స్ ప్రయోగం



ఆశించినంత ఆదరణను అందుకోకపోవడం! "సామాన్య తెలుగు ప్రేక్షకుడు ఏ సినిమాను ఆ సినిమాగానే చూస్తాడు. కాబట్టే, మొదటి భాగం మీద అతిగా ఆధారపడే రెండో భాగంతో కూడిన సీక్వెల్ చిత్రాలు తెలుగు నాట ఆడడం లేదు" అని అనుభవజ్ఞుడైన ఓ దర్శకుడు అన్నారు. మొత్తం మీద వ్యాపార వ్యూహంగా తెలుగులో సీక్వెల్స్ అనుకున్న ఫలితాలను అందించలేదన్నది చేదు నిజం.

సాధారణంగా మనవాళ్ళు సిరీస్‌నూ, సీక్వెల్‌నూ కలగాపులగం చేసి, రెండూ ఒకటే అన్న పద్ధతిలో మాట్లాడేస్తుంటారు. కానీ, శాస్త్రబద్ధంగా చెప్పాలంటే - 'సిరీస్' వేరు! 'సీక్వెల్' వేరు!! జేమ్స్‌బాండ్ పాత్ర చుట్టూ కథ తిరగడం మినహాయిస్తే, పాత్రధారులు, కథా నేపథ్యాలు ఎప్పటికప్పుడు మారిపోయే జేమ్స్‌బాండ్ తరహా చిత్రాలు సిరీసే తప్ప, సీక్వెల్స్ కావు.

మన పురాణాలన్నీ మంచి సిరీస్‌లే!

సిరీస్ చిత్రాలనగానే ఇవాల్టి తరానికి జె.కె. రౌలింగ్ రాసిన నవలల ఆధారంగా తెరకెక్కుతున్న 'హ్యారీపోటర్' సిరీస్ సినిమాలే గుర్తుకురావడం సహజం. కానీ, నిజం చెప్పాలంటే ఇలాంటి కథలు, వెండితెర గాథలు మనకూ ఉన్నాయి. విస్తృతమైన క్యాన్వాస్ ఉన్న పురాణేతిహాస కథలపై ఆసక్తి ఉన్న దర్శకుడు ఒక్కో చిత్రంలో దానిలోని కొన్ని ఘట్టాల వరకు తెర మీదకు ఎక్కించడం జరుగుతుంటుంది.

పాత్రధారులు వేరు కానీ, అదే రాముడు, అదే కృష్ణుడు పాత్రలు ఈ సిరీస్ సినిమాలన్నిటిలో కనిపిస్తాయి. ఉదాహరణకు, రామాయణ కథంటే ఎంతో ఇష్టపడే దర్శకుడు బాపు 'సీతా కల్యాణం', 'సంపూర్ణ రామాయణం', లవకుశుల కథ ఆధారంగా తాజాగా తీస్తున్న 'శ్రీరామరాజ్యం' చిత్రాలను ఒక 'సిరీస్'గా పేర్కొనవచ్చు. అది తెలుగు తెరపై రామాయణం సిరీస్. అలాగే, మహాభారత గాథను ఆధారంగా చేసుకొని, ఎన్టీరామారావు స్వీయదర్శకత్వంలో నిర్మించిన 'శ్రీకృష్ణ పాండవీయం', 'శ్రీమద్విరాటపర్వం', 'దాన వీర శూర కర్ణ' చిత్రాలు వెండితెరపై మహాభారతం సిరీస్ అనవచ్చు.

వేర్వేరు సినిమాల్లో ఒకే పాత్ర

ఇక కథలకు సీక్వెల్, సిరీస్‌లే కాకుండా సాంఘిక పాత్రలకు కొనసాగింపులు కూడా తెలుగు చిత్రాల్లో వచ్చాయి. రామ్‌చరణ్ తేజ్ 'చిరుత' (2007)లో "లచ్చిమీ" అంటూ 'థాయ్ మసాజ్' చేస్తాననే నపుంసక పాత్రలో కమెడియన్ అలీ అందరినీ నవ్వించారు. ఆ తరువాత కొన్ని నెలలకు వచ్చిన వెంకటేశ్ 'చింతకాయల రవి'లో కూడా అలీ అదే 'లచ్చిమీ' పాత్రను పోషించారు. ఇలా సీక్వెల్ కాకపోయినా, ఒక హిట్ పాత్ర వేరొక స్క్రిప్టులోకి ప్రవేశిస్తోంది. అలాగే, బాపు - రమణల 'ముత్యాలముగ్గు' (1975)లో రావు గోపాలరావు పోషించిన కాంట్రాక్టరు పాత్ర ఈ మధ్య 'భజంత్రీలు' (2007)లో అదే రూపురేఖలతో, అలాంటి హావభావాలతోనే కోట శ్రీనివాసరావు ద్వారా

వెలసింది.

కొనసాగింపులతో లాభమా? నష్టమా?

నిజానికి, 'సీక్వెల్' అంటేనే కొనసాగింపు అని అర్థం. ఇలా పాత్రలు కానీ, కథలు కానీ కొనసాగిస్తూ సినిమాలు తీయడమనేది విజయాన్ని కూడా కొనసాగించడానికే! సాధారణంగా మొదటి సినిమా తాలూకు ఆలోచనల మత్తు నుంచి ఈ సీక్వెల్స్‌కు అంకురార్పణ జరుగుతుంటుంది. అప్పటికే విజయం సాధించిన ఇతివృత్తాన్నీ, పేరునూ ఆధారంగా చేసుకొని, ఈ కొనసాగింపు చిత్రాలు వస్తుంటాయి. దాంతో, సహజంగానే నిర్మాణంలో ఉండగానే ఈ సీక్వెల్స్‌కు విశేష ప్రచారం, ప్రజల్లో విస్తృతమైన ఆసక్తి లభిస్తున్నాయి. ప్రారంభ వసూళ్ళు రావడానికి కూడా అది తోడ్పడుతోంది.

కానీ, ఈ కొనసాగింపు చిత్రాలతో తిప్పలు కూడా లేకపోలేదు. ఫలానా హిట్ సినిమాకు రెండో భాగమనో, తదుపరి రూపమనో ఊదరగొట్టే సరికి, సహజంగానే ప్రేక్షకుల్లో అంచనాలు పెరుగుతాయి. తీరా విడుదలయ్యాక, జనం అనివార్యంగా దాని తొలి సినిమాతో పోల్చి చూస్తారు. లేనిపోని పోలికలు అసంతృప్తికి దారి తీసి, సినిమా వాణిజ్య ఫలితంపై ప్రభావం చూపే ప్రమాదం ఎంతైనా ఉంది. అందుకే, సీక్వెల్స్, సిరీస్ అనే ఆలోచన ఎంత లాభమో, అంత నష్టం కూడా! మొత్తం మీద అది మామూలు సినిమా అయినా, మునుపటి హిట్ చిత్రానికి కొనసాగింపు సిరీస్ అయినా, సీక్వెల్ అయినా విజయానికి మార్గం ఒక్కటే - ప్రేక్షకుణ్ణి మరో ఆలోచనలోకి పోనివ్వకుండా తెర మీది ఘటనల్లో లీనం చేయడమే!

★



నయా సెలూన్లు... అవే సవాళ్లు...

ఒకప్పుడు జుట్టు పెరిగినప్పుడు, గడ్డం గుచ్చుకుంటున్నప్పుడు మాత్రమే క్షురకులు గుర్తొచ్చేవారు. గ్రామాల్లో ఇంటికే వచ్చి చేసిపోయేవారు. పట్టణాల్లో రోడ్డుపక్కన చెట్టు నీడలోనో... చిన్న బంకులోనో... ఆ సౌకర్యం వుండేది. అక్కడ పాడవు కాళ్ల చక్క కుర్చీ... దాని ఎదురుగా తగిలించిన పెద్ద అద్దం... దాని పక్కనే అతికించిన సినీ తారల బొమ్మలు...దర్శనమిచ్చేవి. మరి నేడో! సెలూన్ రూపమే మారిపోయింది. కేశ సంస్కారంతో పాటు చర్మ సౌందర్యమూ ముఖ్యమయింది. వృత్తిదార్లను వెనక్కినెట్టి వ్యాపారులు ప్రవేశిస్తున్నారు. సదరు మార్పుల సమాహారమే ఈ వారం అట్టమీది కథ.

- ఎస్.ఎస్.ఆర్.శాస్త్రి

రకరకాల కటింగ్‌లూ, గడ్డాలూ ఎప్పటినుంచో వున్నా సెలూన్లు నేడు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. మగవారికే పరిమితమైన క్షౌరవృత్తి బ్యూటీ పార్లర్ల సంస్కృతి వచ్చాక మహిళలకూ విస్తరించింది. పురుషులు కూడా ముఖ వర్చస్సు కోసం రకరకాల ఫేస్‌ప్యాక్‌లు చేయించుకొంటున్నారు. మహిళల్లో వాలుజడల స్థానాన్ని 'పోనీటైల్', 'బాబ్డ్‌హెయిర్'లు ఆక్రమించాయి. కాలి గోళ్ల మొదలు కనుబొమల వరకు సౌందర్యానికి ప్రాధాన్యం పెరిగింది. దానికోసం ఎంత ఖర్చు చేసేందుకైనా వెనుకాడట్లేదు. ఇప్పుడు ఇదో లాభసాటి వ్యాపారంగా మారింది. బ్యూటీపార్లర్ల ఏర్పాటుకు పెద్దపెద్ద సంస్థలు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నాయి. చివరకు ప్రభుత్వ వృత్తి శిక్షణా సంస్థల్లో కూడా ఇదో సబ్జెక్ట్‌గా చేరిపోయింది. బ్యూటీపార్లర్ల రంగప్రవేశంతో క్షౌరవృత్తి రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. క్షౌరవృత్తిలో స్టైల్స్‌కే ప్రథమ ప్రాధాన్యం. ఎక్కడ కొత్త స్టైల్ ఉంటుందో యువతీ యువకులు అక్కడకు పరుగులు తీస్తున్నారు. దీంతో హెయిర్ కటింగ్ సెలూన్లకు బ్యూటీపార్లర్ల అవతారం ఎత్తక తప్పట్లేదు.

రకరకాల రంగులు

గతంలో తలపై వెంట్రుకలు కొద్దిగా తెల్లబడితే తెగ బాధపడిపోయేవారు. ఇప్పుడు కాలం మారుతోంది. ఇష్టమొచ్చిన రంగును నెత్తిన రాసుకొని దాన్నే స్టైల్‌గా మార్చుకుంటున్నారు. ముఖ్యంగా యువత ఇలాంటి ప్రయోగాలను ఆహ్వానిస్తోంది. ఒకప్పుడు చింపిరి జుట్టంటూ వేళాకోళం చేస్తే ఇప్పుడు అదే ఫ్యాషనై కూర్చొంది. నున్నగా గడ్డం గీసుకోవడం నేటి ఫ్యాషన్ కాదు. తెరపై ఏ హీరోను చూసినా మాసిన గడ్డంతో కన్పిస్తాడు. మనకు కాస్తో కూస్తో పరిచయం ఉన్న గడ్డం 'ఫ్రెంచ్ కట్'. ఇప్పుడు సగం గడ్డం చేయించుకొని చెంపలపై వదిలేస్తే అదే ఫ్యాషన్. కనుబొమల్ని కత్తిరించుకోవడం కూడా ఫ్యాషనై పోయింది. జుట్టుపై ఎన్ని ప్రయోగాలు చేస్తే పెట్టుబడిదారులకు అన్ని లాభాలు. రకరకాల రంగులు, క్రీములు, లోషన్లు మార్కెట్లోకి విడుదల చేస్తున్నారు. సినిమాల్లో హీరో, హీరోయిన్లు, విలన్ల హెయిర్‌స్టైల్, గడ్డాలను అనుకరించేందుకు యువత పోటీ పడుతోంది.

బహుళజాతి సంస్థల రంగ ప్రవేశం

హెయిర్ కటింగ్ సెలూన్లు క్షౌర వృత్తిదార్ల చేయి దాటిపోతున్నాయి. దేశీయ పెట్టుబడిదారులే కాదు...బహుళజాతి సంస్థలు కూడా లక్షల రూపాయల పెట్టుబడులతో,



దేవాలయాల్లో వివక్ష

దేవాలయాల్లో క్షౌరవృత్తి చేస్తున్న వృత్తిదారులు ఇప్పటికీ తీవ్ర వివక్షను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం గుర్తించిన దేవాలయాలు దాదాపు 38 వేల వరకు ఉన్నాయి. వీటికి ప్రభుత్వం 6ఎ, 6బి, 6సిగా గ్రేడ్‌లను ఇచ్చింది. రాష్ట్రంలో కళ్యాణకట్టల ద్వారా ప్రభుత్వానికి వస్తున్న సంవత్సర ఆదాయం అక్షరాలా రూ.400 కోట్లు. ఈ ఆదాయంలో పావుభాగం కూడా క్షౌరవృత్తిదారుల సంక్షేమానికి ఖర్చు చేయట్లేదు. పైపెచ్చు వారితో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నాయి. కళ్యాణ కట్టల్లో వీరికి కనీస వసతులు కల్పించడంలో కూడా ప్రభుత్వాలు విఫలమయ్యాయి. కిలో వెంట్రుకలు రూ.10 వేల నుండి రూ.20 వేల వరకు ధర పలుకుతున్నాయి. వెంట్రుకల వేలంపాటల్లో కాంట్రాక్టర్లు సిండికేట్‌గా మారి రూ.వెయ్యి కోట్లు విలువ చేసే వెంట్రుకలను రూ.400 కోట్లకే కొనేస్తున్నారు. ఇంతేకాదు! తిరుమలలో మిరాశీ (వంశపారంపర్య) వ్యవస్థను రద్దు చేస్తూ సంక్షేమ చర్యలు అమలు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కూడా అమలుకు నోచుకోలేదు. అదే సందర్భంలో తిరుమలలోని వేదపండితులకు మాత్రం ఎక్కువ జీతాలు అమలు చేస్తున్న విషయం గమనార్హం. కులాన్ని బట్టి ఇక్కడ వివక్ష ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. తిరుపతిలో 1500 మంది క్షురకులు అవసరం కాగా ఇప్పుడు అక్కడ కేవలం 500 మంది మాత్రమే తలనీలాలు తీసేపనిలో ఉన్నారు. ఉన్నవారితోనే నాలుగు షిఫ్టుల్లో పని చేయించుకుంటున్నారు

రకరకాల పేర్లతో ఈ వ్యాపారంలోకి దిగుతున్నాయి. అనూస్, టాప్‌లైన్, ఎవిలాష్, బబుల్, హబీబ్, శ్రీదేవి, వివిఎల్‌సిసి, మిర్రర్, లోరల్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు దేశవ్యాప్తంగా ఈ వృత్తిలోకి వచ్చేశాయి. తమ శాఖల్ని అన్ని రాష్ట్రాల్లో నెలకొల్పుతున్నాయి. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి అధునాతన సౌకర్యాలతో, ఆకర్షణీయమైన ప్రకటనలతో ఈ కంపెనీలు ప్రజల్ని మాయ చేస్తున్నాయి. ప్రచారానికే కోట్లు ఖర్చు చేస్తున్నాయి. ప్రజలు సహజంగానే ఆ వలలో పడుతున్నారు. మారుతున్న జీవనశైలి దిగువ, మధ్యతరగతి ప్రజల్ని ఇటువైపు తీవ్రంగా ఆకర్షిస్తోంది. పాతకాలం తరహాలో కర్రకుర్చీలు వేసి క్షౌరం చేస్తామంటే ఆదరించేవారు కరవౌతున్నారు. గతంలో నాయీ బ్రాహ్మణ కులస్తులకే పరిమితమైన ఈ వృత్తిలోకి ఇప్పుడు అన్ని కులాల వారూ ప్రవేశిస్తున్నారు. దీంతో పోటీ పెరిగిపోతోంది. ఒకర్ని చూసి మరొకరు అప్పులు చేసి హంగు, ఆర్భాటంతో షాపులు పెడుతున్నారు. ఈ పోటీతత్వం ఎక్కడి దాకా వెళ్లిందంటే ఓ దుకాణంలో రూ.20 వేలు పెట్టి కుర్చీ కొంటే మరో షాప్‌లో రూ.50 వేలు పెట్టి కుర్చీ కొనే పరిస్థితి ఏర్పడింది. సనాతన కాలం నుండీ 'దీన్నే కుల వృత్తిగా చేస్తూ వస్తున్న సాంప్రదాయ క్షౌరవృత్తిదారులు ఇన్నేళ్లలో సంపాదించుకున్న ఆస్తులు ఏమీలేవు. పైపెచ్చు అప్పుల భారం మాత్రమే మిగులుతోంది.

పెట్టుబడిదారుల హంగు ఆర్భాటం

మన రాష్ట్రంలో ప్రముఖంగా విన్పించే ఓ బ్యూటీ పార్లర్‌కు విజయవాడ పట్టణంలో 20 గదుల్లో షాపు ఉంది. కోట్లలో పెట్టుబడి. ఒక గదిలో బ్లీచింగ్ చేస్తే మరో గదిలో బాడీ మసాజ్. ఆ తర్వాత స్టీమ్ బాత్. సకల సుఖసౌకర్యాలన్నీ ఇక్కడే ఉంటాయి. సెంట్రల్ ఏసీ ప్రత్యేక ఆకర్షణ. క్రాస్ జెండర్ (ఆడవారికి మగవారు, మగవారికి ఆడవారు) మసాజ్ కావాలంటే దానికి ప్రత్యేకమైన రేటు. ఒకసారి ఈ షాప్‌లోకి వెళ్తే మినిమం బిల్లు రూ.1500. షాపులు ఏర్పాటు చేసేది ఒకరైతే వాటిలో పనిచేసేది వేరేవారు. ఒకసారి పెట్టుబడి పెట్టి ఆ తర్వాత లాభాలను లెక్కించుకోవడమే వారిపని. ఇందులో పనిచేసేందుకు కూడా వృత్తి నైపుణ్యం ఉన్నవారికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు. శిక్షణ తర్వాత వారు మరోచోటకు వెళ్లకుండా ముందే అగ్రిమెంట్ రాయించుకుంటారు. ఫలితంగా శిక్షణ పూర్తయిన బ్యాచ్‌లు వస్తుంటే కొత్త షాపుల్ని ఏర్పాటు చేస్తూ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నారు.

షాపులు పెట్టుకోవడమే గగనం

ఒకప్పుడు ఇంటింటికీ తిరిగి క్షురకర్మలు చేసే క్షౌరవృత్తిదారుల జీవితాల్లో సామాజిక సంఘర్షణలు పెరిగిపోయాయి. తరతరాలుగా గ్రామాల్లో ఎంత పనిచేసినా ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుదల



క్షౌరవృత్తి ఎలా పుట్టిందంటే...

ఇప్పుడు క్షౌరవృత్తిదారులుగా పిలవబడుతున్న వారు ఒకప్పుడు ఆయుర్వేద వైద్యులు. వ్రణాలకు (పుండ్లు, గడ్డలు) రకరకాల ఆకులు, పసర్లు కలిపి వైద్యం చేసేవారు. ఆ సమయంలో వ్రణం ఉన్న శరీరభాగంలోని వెంట్రుకలను పదునైన కత్తితో తొలగించేవారు. క్రమేణా ఆయుర్వేద వైద్యం ప్రాధాన్యతను కోల్పోయి అల్లోపతి వైద్యం అందుబాటులోకి వచ్చింది. ఆ స్థాయిని అందుకోలేని వృత్తిదారులు క్షురకులుగా స్థిరపడిపోయారు. ఎలాగూ శరీరంపై వెంట్రుకలను తొలగించే చాకచక్యం తెలుసుకాబట్టి వారికి ఈ పని కొత్తగా అన్పించలేదు. అదే చివరకు వారికి పట్టెడన్నం పెట్టే చేతివృత్తిగా మిగిలిపోయింది. కత్తెర్లు లేని కాలంలో పదునైన కత్తితోనే 'గిర్దావరి కటింగ్' చేసేవారు. అంటే పాతకాలంలో బ్రాహ్మణులు తల చుట్టూ వెంట్రుకలు తీసేసి మధ్య ఉన్న వెంట్రుకలను ముడి వేసేవారు. దీన్నే కచ్చుడం అనే వారు. ఈ తరహా కటింగే అప్పట్లో ఉండేది. కత్తెర్లు వచ్చాక హెయిర్ కటింగ్ రూపురేఖలే మారిపోయాయి.

నిధులేవీ!

నాయీబ్రాహ్మణులు పోరాడి ఫెడరేషన్‌ను ఏర్పరచుకొన్నారు. 2 వేల సొసైటీలు ఏర్పడ్డాయి. వీటిలో చేరిన సభ్యులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు రుణం ఇవ్వాలన్నా 300 కోట్ల బడ్జెట్ అవసరం. కాని 25 లక్షలు కేటాయించి చేతులు దులుపుకొంటూ నిర్లక్ష్యం వహిస్తోంది ప్రభుత్వం. క్షౌరవృత్తి చేయడమంటే వస్తువులను ఉత్పత్తి చేయడం కాదు. ప్రత్యక్షంగా సేవలు చేయాల్సి వుంటుంది. సేవలు పొందిన వారు ఇచ్చిన పారితోషికంతో తమ కుటుంబాలను పోషించుకొంటూ జీవనం సాగిస్తుంటారు. ఇలాంటి క్షౌర వృత్తిని వ్యాపారంగా గుర్తించి ఇతర వ్యాపార సంస్థలతో సమానంగా క్షౌరశాలలో విద్యుత్ చార్జీలు వసూలు చేస్తున్నది ప్రభుత్వం. మరోవైపు రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తోంది. బానేవుంది. మరి రైతులమీద ఆధారపడి జీవిస్తున్న క్షౌరవృత్తికి అవసరమైన విద్యుత్ కూడా ఉచితంగా ఇవ్వడం సమంజసం. దేవాలయాల్లో పనిచేస్తున్న క్షౌరవృత్తిదారుల వల్ల 400 కోట్ల రూపాయల ఆదాయం పొందుతోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం వారికి పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదు. ఒకవైపు పెట్టుబడిదారుల ప్రవేశాన్ని ఆహ్వానిస్తూ రెండోవైపు కుర్చీకి నెలకు 500 రూపాయల చొప్పున వృత్తి పన్నులు చెల్లించాలని నోటీసులివ్వడం సరైన చర్య కాదు. ఇది క్షౌరవృత్తిదారులను వృత్తికి దూరం చేయడమే. ప్రజలకు క్షౌరవృత్తి అందుబాటులో వుండాలంటే సులభ కాంప్లెక్స్‌ల మాదిరి క్షౌరశాలలకు గదులు నిర్మించి ఇవ్వాలి. అలాగే క్షౌరశాలలు పెట్టుకోవడానికి ఫుట్‌పాత్‌ల వెంట స్థలాలు కేటాయించాలి.

-దేవరకొండ నాగరాజు, ఆంధ్రప్రదేశ్ క్షౌరవృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

లేకపోవడంతో ఇప్పుడు వారి దృష్టి పట్టణాలపై పడుతోంది. పట్టణాలకు వలస వచ్చి అక్కడే ఏదో ఒక షాపులో పనిచేయడం, ఆ తర్వాత సొంతగా షాపులు పెట్టుకోవాలని కలలు కనడం సర్వసాధారణంగా మారాయి. ఇక్కడ కూడా ఆర్థికపరమైన సమస్యలే వారిని వెంటాడుతున్నాయి. షాపు పెట్టాలంటే కనీసం రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలు అవసరమౌతున్నాయి. మంగలి షాపులకు మడిగెలను అద్దెకు ఇవ్వాలంటే గృహయజమానులు వేలకు వేల అడ్వాన్స్‌లు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఊళ్లలోని కొద్దిపాటి భూముల్ని అమ్ముకోవడం అదీ చాలక వడ్డీలకు డబ్బు తీసుకోవడం చేస్తున్నారు. తీరా షాపు పెట్టాక పోటీగా మరొకరు వస్తే ఉన్న కష్టమర్లను ఇద్దరూ పంచుకోవాల్సిన దుస్థితి. దీంతో ఆదాయ మార్గాలకు గండిపడుతోంది. దానికి తోడు హెయిర్ కటింగ్ సెలూన్లలో వాడే బ్లేడు మొదలు ఫేస్‌క్రీమ్‌ల వరకు అన్నింటి ధరలు ఆకాశాన్ని చూస్తున్నాయి. ప్రభుత్వాలు వాటిపై విధిస్తున్న పన్నుల వల్ల రేట్లు పెంచక తప్పని పరిస్థితి. దానికితోడు కష్టమర్లు ఎక్కడ చేజారిపోతారోనన్న భయం. వెరసి షాపులు పెట్టుకున్నా వారి బతుకులు దినదిన గండంగానే మారుతున్నాయి. పెట్టుబడిదారులు మార్కెట్లోకి రోజుకో కొత్తరకం క్రీమ్‌లు, రేజర్లను విడుదల చేస్తుండటం కూడా వారి వ్యాపారానికి గండంగానే మారుతోంది. కష్టమర్లను సంతృప్తి పరచడం కోసం ఖరీదైనా వాటిని కొనక తప్పని పరిస్థితి. దానికి తోడు హెయిర్ కటింగ్ సెలూన్లే బ్యూటీ పార్లర్‌లుగా మారుతున్న రోజులు. దానికి తగ్గట్టు హంగు ఆర్భాటం ఉండాలి. దానికోసం మళ్లీ అప్పు చేయడం. ఇలా క్షౌరవృత్తి నిత్య పెట్టుబడి వ్యాపారంగా మారిపోతోంది. అప్పుల కోసం డైలీ ఫైనాన్స్‌లను ఆశ్రయించాల్సి వస్తుంది. రోజువారీ ఆదాయంలో వారికి అసలు, వడ్డీతో కలిపి కట్టాల్సి వస్తోంది. పోటీలు పడి షాపులు పెట్టి వడ్డీలు కట్టలేక రాత్రికి రాత్రే కట్టుబట్టలతో దుకాణాలను వదిలేసి వెళ్లిపోయిన వారూ లేకపోలేదు.

యంత్రాలదే హవా

మెల్లమెల్లగా చేతి నైపుణ్యం స్థానాన్ని యంత్రాలు ఆక్రమిస్తున్నాయి. ఇప్పుడు గడ్డం చేసుకోవాలంటే రేజర్, బ్లేడ్ అవసరం లేదు. ఓ మెషిన్‌ను కొనుక్కుంటే దాని పని అది చేసుకుపోతుంది. మసాజ్ చేసుకొనేందుకు కూడా మిషన్లు వచ్చేశాయి. రకరకాల రేజర్లు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. చివరకు అవాంఛిత రోమాలను తొలగించుకోవడం కోసం ప్రత్యేకంగా క్రీమ్‌లే వచ్చేశాయి. దాన్ని రాసుకొని బట్టతో తుడిచేస్తే రోమాలు ఊడిపోతాయి. ఇలాంటి వాటిని ఉత్పత్తి చేయడంలో బహుళజాతి,పెట్టుబడిదారీ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. లింగభేదం లేకుండా మనిషన్న వాడికి తల ఉంటుంది. దానిపై జుట్టుంటుంది. దాన్ని సంరక్షించుకోవడానికి ఖర్చు చేయక తప్పదు. ఈ ధోరణే పెట్టుబడిదారులకు ఆదాయ వనరుగా మారింది.

శిక్షణ ఏదీ?

క్రమేణా వృత్తికి దూరమై రకరకాల పనులకోసం వలసలు వెళ్తున్న తమ వారసుల కోసం రాష్ట్రంలోనే విగ్గుల పరిశ్రమ ఏర్పరచి యువకులకు ఉపాధి కల్పించాలని చాలాకాలంగా వృత్తిదారులు డిమాండ్ చేస్తున్నారు. కానీ ఈ వృత్తిని వ్యాపార దృక్పథంతో చూస్తున్న పాలకులు

'మేర'లు పెంచాలని డిమాండ్

క్షౌరవృత్తిదారులు ఆర్థికంగా, సామాజికంగా ఎంతటి దోపిడీకి గురవుతున్నారో 'మేర' విధానాన్ని పరిశీలిస్తే అర్థమౌతుంది. గ్రామాల్లో ఇప్పటికీ ఈ విధానం కొనసాగుతోంది. ఇంటికి ఒకరికి చొప్పున 25 మానికలు 'మేర'గా ఇస్తారు. ఇంట్లో ఇద్దరు వివాహితులు ఉంటే రెండు 'మేర'లు ఇస్తారు. పాతకాలంలో పంట పండాక కళ్లెంలోంచి మోసినంత తీసుకెళ్లమని చెప్పేవారు. ఇప్పుడు వ్యవసాయంలో పెట్టుబడులు పెరగడంతో ఆ విధానం పోయింది. కళ్లెంలోని చివరి భాగం 'తాలు'ను మాత్రమే ఇస్తున్నారు. ఈ మేరలు తీసుకోవడానికీ సవాలక్ష నిబంధనలు ఉన్నాయి. ఆసాముల ఇళ్లలో మగ పిల్లలకు గడ్డం వచ్చేవరకు ఉచితంగా కటింగ్ చేయాలి. గడ్డం వచ్చాక సగం మేర ఇస్తారు. పెళ్లి ఐతేనే పూర్తి మేర ఇస్తారు.సదరు ఆసామి కొడుకు 40 ఏళ్లు దాటినా పెళ్లి చేసుకోకపోయినా సగం మేరతో సరిపుచ్చుకోవాల్సిందే! అలాగే 60 ఏళ్లు దాటిన వృద్ధులకు ఉచితంగా క్షురకర్మలు చేయాలి. తీరా పెళ్లీడు వచ్చిన సదరు ఆసామి కొడుకు వలస వెళ్లి అక్కడే పెళ్లి చేసుకుంటే 'మేర' ఉండదు. అప్పటి వరకు క్షౌరవృత్తిదారుడు ఆయనకు చేసిన సేవలకు లెక్కకట్టరు. ఇటీవలి కాలంలో ఈ తరహా వలసలు పెరిగిపోవడంతో వృత్తిదారుల్లో ఆందోళన పెరిగిపోతోంది. మేరలను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. దీన్ని అగ్రకుల ఆసాములు సహించట్లేదు. ఇన్నాళ్లు అణిగిమణిగి ఉన్న వృత్తిదారులు ఇప్పుడు డిమాండ్ చేస్తుంటే దాడులకు పాల్పడుతున్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో జరిగాయి. గ్రామాల్లో 'మేర'ల పేరుతో వెట్టిచాకిరీ విధానం అమలౌతోంది. దానికి తోడు వారికి గౌరవం, మర్యాద, సమానత్వం లేవు.



కనుమరుగౌతున్న సాంప్రదాయాలు

వాద్యకారులుగా, క్షౌరవృత్తిదారులుగా వారు చేస్తున్న సేవ తక్కువేం కాదు. దేవాలయాల్లో వాద్యకారుడు మంగళవాయిద్యాలు మోగించనిదే దేవుడికి మేలుకొలుపు ఉండదు. ప్రజలు తల నీలాలు ఇవ్వాలంటే వారి చేతిలో కత్తి కదలాడాల్సిందే. అప్పుడే భక్తి, ముక్తి దక్కుతాయని విశ్వాసం. మనిషి పుట్టుక నుండి చనిపోయే వరకు క్షౌరవృత్తిదారుడి అవసరం సమాజానికి ఉంది. భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో వీరిది ప్రత్యేకస్థానం. నాయీబ్రాహ్మణ కులంలోని పురుషులు క్షౌర వృత్తిని చేస్తే వారిళ్లలోని మహిళలు మంత్రసాని పనులు చేస్తారు. వీరి ద్వారానే మంత్రసాని వ్యవస్థ ఆవిర్భావం జరిగింది. గర్భవతులు బిడ్డకు జన్మనిచ్చేవరకు వీరి సేవల్ని కులంతో పట్టింపు లేకుండా వినియోగించుకుంటారు. ఆ తర్వాత మైలస్నానం పేరుతో మంత్రసానికి 'సంభావన' ఇస్తారు. ఇంత కావాలి అని డిమాండ్ చేసే పరిస్థితి లేదు. వారిచ్చింది తీసుకోవడం తప్ప. డెలివరీ అయ్యే వరకు మంత్రసాని వారింట్లో ఒకరిగా మెలుగుతుంది. డెలివరీ అయిన మహిళను 10 రోజుల వరకు ఇంట్లోని కుటుంబసభ్యులు కూడా ముట్టుకోరు. తల్లీబిడ్డలకు అవసరమైన అన్ని సౌకర్యాలు, సేవల్ని మంత్రసానే అందిస్తుంది. 11వ రోజు మైలస్నానం అయ్యాక తల్లీబిడ్డల్ని ఇంట్లోకి తీసుకొని మంత్రసానిని బయటకు పంపేస్తారు. ఆ తర్వాత ఆమె వారి ఇళ్లలోపలకు వెళ్లకూడదు. అవకాశవాద కుల వివక్షకు ఇది నిదర్శనం. బిడ్డకు మూడునెలల వయసు దాటాక మైల వెంట్రుకల పేరుతో పుట్టు వెంట్రుకలు తొలగిస్తారు. దాన్ని చేసేది మళ్లీ క్షౌరవృత్తిదారుడే. అక్కడి నుండి ఆ బిడ్డకు క్షురకర్మలు నిర్వహిస్తారు. ఆడపిల్లలు రజస్వల ఐనప్పుడు, మగపిల్లలకు ఉపనయనం, వివాహం వంటి వేడుకల్లోనూ వృత్తిదారుడి అవసరం ఉంటుంది. చివరకు చనిపోయాక వారి సగోత్రీకులకు(దాయాదులు) గుండు చేయడం వరకు వీరి పాత్ర ఉంటుంది. ఇలా మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు క్షౌరవృత్తిదారుల సేవలు అవసరం. సమాజంలోని సాంప్రదాయాలను గౌరవిస్తూనే క్షౌరవృత్తిదారులు జీవనాన్ని వెళ్లదీస్తున్నారు.

ఆ దిశగా ఎలాంటి ప్రయత్నాలు చేయట్లేదు. అలాగే సాంప్రదాయ వృత్తిదారుల పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి, వారికి సర్టిఫికెట్లు ఇవ్వాలన్న డిమాండ్‌ను కూడా ప్రభుత్వం పట్టించుకోవట్లేదు.

భారీ భారాలు...పెడధోరణులు

జుట్టునే నమ్ముకున్న సాంప్రదాయ క్షౌరవృత్తిదారులు జీవన పోరాటంలో అలసిపోతుంటే, దాన్ని అమ్ముకుంటున్న సంస్థలు మాత్రం కోట్ల రూపాయల్లో లాభాలు ఆర్జిస్తున్నాయి. వీటి ప్రవేశాన్ని అడ్డుకొని, వృత్తిదారులను కాపాడాల్సిన ప్రభుత్వాలు ఏనాడో వారి సంక్షేమాన్ని మర్చిపోయాయి. ఎంత లాభాలు లేకుంటే రిలయన్స్ వంటి సంస్థలు రాష్ట్రంలో 400 హెయిర్ సెలూన్లు పెట్టాలని ప్రతిపాదిస్తాయి. వీటివల్ల ఎవరికి లాభం? కేవలం రూ.10 నుండి రూ.15తో అయిపోయే షేవింగ్ ఖర్చు ఇలాంటి సంస్థల వల్ల రూ.200కు చేరినా ఆశ్చర్యంలేదు. ఇది ప్రజలపై పరోక్షంగా భారాన్ని మోపడమే.

సేవా దృక్పథంతో చేస్తున్న క్షౌరవృత్తిని ప్రభుత్వం వ్యాపారీకరణ చేయడాన్ని క్షౌరవృత్తిదారుల సంఘాలు తప్పుపడుతున్నాయి. హెయిర్ కటింగ్ సెలూన్లపై విద్యుత్ బిల్లుల భారం భారీగా ఉంటున్నాయని చెప్తున్నారు. ప్రస్తుతం యూనిట్ ధర రూ.6.25 పైసలు ఉంది. విద్యుత్ ఛార్జీల్లో రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు షాపుల్లో వాడే కాస్మోటిక్స్‌పై ప్రభుత్వం వసూలు చేస్తున్న 12.5 శాతం పన్నును మినహాయించాలని కోరుతున్నారు. జీవో 13,14 ప్రకారం అన్ని పంచాయితీలు, మున్సిపాలిటీల్లో క్షౌరశాలలకు ప్రత్యేకంగా గదులు కేటాయించాలి. దీనికి మంగళం పాడి వేలంపాటలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ డబ్బున్న వారు షాపుల్ని దక్కించుకొని వాటిని వృత్తిదారులకు సబ్‌లీజులకు ఇస్తున్న దాఖలాలు ఉన్నాయి.

మెన్స్ బ్యూటీపార్లర్ల పేరుతో యువతుల్ని కురచదుస్తుల్లో ఉంచి తద్వారా పురుషుల్ని ఆకర్షించే నీచ స్థితికి క్షౌరవృత్తిని బహుళజాతి సంస్థలు దిగజార్చాయి. ఇది సమాజానికీ యోగ్యం కాదు. యువత పెడదోవ పట్టే కేంద్రాలుగా బ్యూటీపార్లర్లు మారిపోతున్నాయి. సాంప్రదాయ వృత్తిదారులు ఈ సేవలు చేసినన్నాళ్లు ఇలాంటి పెడధోరణులు లేవు. పెట్టుబడిదారుల రంగ ప్రవేశం తర్వాతే సమాజంలో ఈ తరహా మార్పులు వస్తుండటం గమనార్హం. దీన్ని సాంప్రదాయ క్షౌరవృత్తిదారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.



నేటికీ వివక్ష

క్షౌరవృత్తిదారులు ఇన్నేళ్ల సామాజిక జీవనంలో సంపాదించుకున్న ఆస్తులు ఏమీ లేవు. చివరకు పిల్లలకు ఉన్నతమైన చదువులు కూడా చెప్పించుకోలేని దుస్థితి. గ్రామాల్లో ఏడవ తరగతి లేదా 10వ తరగతి వరకు చదివిస్తే అదే గొప్ప చదువు. ఆ తర్వాత వారు కూడా కులవృత్తిలోకి రావాల్సిందే. కానీ ఇప్పుడు మారుతున్న కాలంలో ఈ వృత్తిలోకి వచ్చేందుకు యువకులు సిద్ధపడటం లేదు. గ్రామాల్లోని అగ్రకులస్తుల పిల్లలు వారిని గేలిచేయడం, తక్కువగా చూస్తుండటంతో పట్టణాల్లో ఏదో ఒక పనిచేసుకోవడానికి వలసలు వెళ్తున్నారు. ఇప్పటికీ గ్రామాల్లో 'మంగలిని వచ్చానమ్మా' అంటూ వృత్తిదారులు ఇంటింటికీ తిరిగి బిక్షాటన చేస్తుండటాన్ని గమనించవచ్చు.

అర్ధాయుష్షే!

తలనీలాలు తీయించుకొనేందుకు దేవాలయాలకు రకరకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వస్తుంటారు. క్షురకులు మాత్రం అందర్నీ సమాన దృష్టితో చూస్తుండటం విశేషం. దీనివల్ల వారు తరచూ అనారోగ్యాలకు గురవుతూ అర్ధాయుష్షుతోనే తనువు చాలించాల్సి వస్తోంది. అందుకే తమకు ఉచిత జీవిత బీమా సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. వీరికోసం ఏర్పాటు చేసిన నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్‌ను కూడా క్రమేణా నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయి. గతంలో ఈ ఫెడరేషన్ ద్వారా రుణాలు ఇచ్చేవారు. ఇప్పుడు అవి అటకెక్కాయి. ఇచ్చినా ఇప్పుడున్న పోటీని తట్టుకొనే స్థాయిలో రుణ సౌకర్యం లభించట్లేదు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులు, రెసిడెన్షియల్ కళాశాలలు, పబ్లిక్‌సంస్థలు, హాస్టళ్లు, పోలీస్ విభాగంలోని బార్బర్ పోస్టుల్ని భర్తీ చేయడం లేదు.

ఐక్యతతోనే విజయం

క్షౌరవృత్తిని సేవాదృష్టితో చూడాలే తప్ప వ్యాపారదృష్టితో కాదని తేల్చిచెప్తున్నారు. తమ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్న ప్రభుత్వ విధానాలపై ఐక్యంగా దండెత్తుతున్నారు. ఈ ఐక్యత ఫలితంగానే రాష్ట్రంలో హెయిర్ సెలూన్లు పెడతామని ప్రకటించిన పెట్టుబడిదారీ రిలయన్స్ వంటి సంస్థలు తాత్కాలికంగా తోకముడిచాయి. కానీ ఇది ఇంతటితో పరిష్కారమైనట్టు కాదు. సమీప భవిష్యత్‌లో మరో రూపంలో ఇవి చొచ్చుకు వచ్చే ప్రమాదం లేకపోలేదు. ★

సాలెగూడు

- పి.పున్నారావు

"అబ్బ!... ఎంత బాగుందో!... రేతిరి మంచుకి తడిసింది గావాల. ముత్తేల దండల్లే ముచ్చటగుంది. పొద్దుటెండ మీద పడ్డప్పుడల్లా వరద గూడల్లే ఎట్ట ఎలిగి పోతందో. సన్నటి పోగు దారాలతో ఎంత బాగల్లిందో గూడు." గుడిసె ముందు మంచం మీద కూర్చొని, ఎదురుగా వున్న సాలె గూడును చూస్తూ తనలో తాను అబ్బురపడి పోతూవుంది రమణమ్మ.

"ఇంత సిన్న పురుగు ఎంత అందంగా గూడు కట్టింది. ఇందర బవనమల్లె మెరిసిపోతుంది. మేవూ వుండాం ఏనిగలమల్లే. ఏం చేయనూ. ఇంత మట్టుకు సరిగ్గా నెత్తి మీద కప్పు గూడా ఏసుకోలేకపోయాం. ఏం చేత్తాంలే. ఏ పూటది ఆ పూటకే సరిపోతున్నే. ఇక ఈ బతుక్కి మిగులూ లేదూ. తగులూ లేదూ." ఒక పక్క సాలె గూడుని చూసి మురిసిపోతూ మరో పక్క తన పూరి గుడిసెని... పూరి గుడిసెలాంటి తన బతుకును తలుచుకొని కుమిలిపోతూ వుంది. ఒక్క రమణమ్మదే కాదు దాదాపు పల్లెలోని ఇళ్లన్నీ పూరి గుడిసెలే. అవి కూడా చిల్లులు పడ్డ గొడుగుల్లాగ ఎండకి ఇళ్లేగాని, వానకి ఇళ్లు కావు.

"ఓ.! రమణప్పో...! సారోళ్లొచ్చారు. తొందర్రాయేయ్.." అటుగా పోతూ రత్తమ్మ పిలవటంతో తన ఆలోచనల నుండి బయటపడింది.

"యక్కడే.." గుడిసెలోకి వెళ్లబోతూ అడిగింది.

"అదేనే బిల్డింగు దగ్గిర" చెప్పుకుంటూనే వెళ్లింది రత్తమ్మ. ఆ బిల్డింగ్‌ని ఎప్పుడో పంచాయితీ వాళ్లు కట్టించారు. ఎందుకు కట్టించారనేది సమాధానం లేని ప్రశ్న. మొదట బడికోసం అన్నారు. తరువాత తుఫాను వస్తే తల దాచుకోడానికన్నారు. ఇలా ఎవరికి తోచిన విధంగా వాళ్లు అనడమే తప్ప, దాని ఉపయోగం ఇంతవరకు ఎవరికీ స్పష్టంగా తెలీదు. అందరూ ఎవరి ఇష్టం వచ్చినట్టు వాళ్లు దాన్ని ఉపయోగించుకుంటూ వుంటారు.

పల్లెలోని ఆడవాళ్లందరూ వచ్చారు. అంతా గుంపుగా ఒక్కచోట కూర్చుని వున్నారు. వాళ్లకి ఎదురుగా నలుగురు యువకులు కూర్చున్నారు. టై, టక్కు, బెల్టు, షూ ఆకర్షణీయంగా వున్నారు. షూసు బయట వదలి, బ్యాగులు ముందేసుకుని కూర్చున్నారు. బైక్‌ల మీద వచ్చినట్టున్నారు. అవి బయట నిలబెట్టి వున్నాయి. "నమస్కారం అమ్మా...!" కూర్చొనే అన్నాడు వారిలో ఒక యువకుడు. మిగతా ముగ్గురి కంటె ఇతను సీనియర్ లాగున్నాడు. ప్రతి నమస్కారంగా చేతులు జోడించారంతా.

"చాలామంది మహిళలు ఏదో ఒక పని చేసి, ఎంతో కొంత సంపాదించాలని అనుకుంటారు. అందుకోసం తమకు చేతనైన ప్రతి పనీ చేస్తారు. కాని పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా వుంటుంది. కాబట్టి మీరు వ్యవసాయం, వ్యాపారం, పశువులు మేపటం వంటి ఏవో కొన్ని లాభసాటి పనులు ఎంచుకోండి. వాటికి కావలసిన రుణసహాయం మేము అందజేస్తాం. మీలాంటి పేద మహిళలకే ఋణాలివ్వడానికి మాలాంటి సంస్థలుంది. మాకు ప్రభుత్వ అనుమతి కూడా వుంది" ధారాళంగా చెప్పుకుపోతున్నాడా యువకుడు.

మహిళలందరి ముఖాలు ఆశతో విప్పారుతున్నాయి. ఆనందంతో మెరిసి పోతున్నాయి. వాళ్లందరికి అతడు స్త్రీలను ఉద్ధరించడానికి వచ్చిన స్త్రీబాంధవుడులాగ కన్పిస్తున్నాడు.

"మేము ఇచ్చే రుణ మొత్తాన్ని మీరు ఒక్కసారిగా చెల్లించనవసరం లేదు. కొద్ది కొద్దిగా వారం వారం మీరు తీసుకున్న దాన్ని బట్టి చెల్లిస్తే సరిపోతుంది. వడ్డీ కూడా పెద్దగా వుండదు." ఉదాహరణలతో సహా లెక్కలేసి వివరిస్తున్నాడు.

"బయటికి పోతే నెలకి, వందకి రెండు రూపాయిలుగానీ, మూడు రూపాయిలుగానీ వడ్డీ తీసుకుంటారు." చిన్నగా అంది సుశీలమ్మ.

"బేంకిలో అయితే తక్కువే వుండిందే" జవాబుగా చెప్పింది పక్కనే కూర్చున్న సత్యవతి.

"అసలు మీకు అప్పులెవరు ఇత్తన్నారు? మీ దగ్గిర ఏం వుందని చూసి అప్పు ఇత్తారే? బేంకీ దగ్గరికి పోతే సవాలచ్చ అడుగుతారు. ఆమీలు పెట్టమంటారు. మనం యాడ తెచ్చి పెడతాం చెప్పండి. ఈల్లింకా నయం. మనింటికొచ్చి ఇత్తన్నారు." వీళ్లిద్దరి సంభాషణలు విని తన అనుభవాన్నంతా పంచుకుంది చిన్నమ్మాయి.

"అవును. నిజమేనే" అని అందరూ అనుకున్నారు.

బాగా ఆలోచించుకున్నారు. ఒకరి బాధల్ని ఒకరు, ఒకరి అనుభవాల్ని ఒకరు పంచుకున్నారు. వీటిని సంస్థ వాళ్లు చెప్పే మాటల్తో పోల్చుకున్నారు. అందరూ రుణాలు తీసుకోవాలని నిర్ణయించున్నారు.

"ఇప్పుడు మేమంతా ఏం చేయాలో చెప్పండి సారూ" అందరూ అడిగారు.

"మీరందరూ మూడు గ్రూపులుగా విడిపోవాలి. ప్రతి గ్రూపువాళ్లు ఇద్దరు లీడర్లని ఎన్నుకోవాలి. ఆ లీడర్లు ఇద్దరూ గ్రూపు మొత్తానికి బాధ్యత వహించాలి." అని తినటానికి వీలుగా మాంసాన్ని ముక్కలు చేసినట్లు అందర్ని గ్రూపులుగా విభజించాడు.

"అలాగే మీ అందరికి కనీసం చదవటం, రాయటం వరకైనా వచ్చుండాలి." అనడంతోనే వారందరి గుండెల్లో రాయి పడ్డట్లయింది. ఎందుకంటే వాళ్లందరూ నిరక్షరాస్యులే. అందరూ వేలిముద్రలు వేసి తలకంటుకునే వాళ్లే. అందుకే ఈ విషయంలో తమ నిస్సహాయతను వ్యక్తం చేశారు.

"సరే పదిరోజులు సమయం ఇస్తున్నాం. ఈ లోగా మీరంతా కనీసం సంతకం చేయడమైనా నేర్చుకోండి. దీనితోబాటు మేం చెప్పే ప్రతిజ్ఞను కూడా నేర్చుకోండి. అది మీ అందరికి తప్పకుండా వచ్చుండాలి." అని తమ సంస్థ సిద్ధాంతాలనే ప్రతిజ్ఞగా అందరిచేత చెప్పించాడు. "దైవ భయం, ఐక్యత, ఉత్సాహం మ రియు కష్టపడి పనిచేయడాన్ని మా మార్గముగ అనుసరించెదము/ పాడు పడిన ఇళ్లల్లో మేము నివసించము. మా ఇళ్లు బాగు చేయించుకొందుము. కొత్త ఇళ్లను త్వరలో కట్టించుకుంటాము / మా పిల్లల్ని విద్యావంతులను చేసికొందుము /కట్నములు ఇవ్వటంగాని, తీసికొనుటగానీ చేయము / చేతి పంపు నీటినే తాగుతాం. అవి లేనప్పుడు కాచి చల్లార్చిన నీటినే తాగుతాం/అన్యాయపు బల ప్రయోగము, వత్తిడి ఎవరిపైన చేయము. అట్టి వత్తిడిని మాపై చేయనీయము" వంటి సిద్ధాంతాలని స్త్రీలందరూ రెండు, మూడు సార్లు పలికారు. తరువాత ఆ యువకుడు మాట్లాడుతూ "ఈ ప్రతిజ్ఞలో ముందు ముందు ఎటువంటి మార్పులైనా చేసే అధికారం మా సంస్థకే వుంది. ఈ మార్పులకు సంబంధించి తుది నిర్ణయం సంస్థకే వుంటుంది"

అని చెప్పి ముగించాడు.

అందరూ చదవటం రాకపోయినా, సంతకం చేయటం నేర్చుకున్నారు. అది చదువురాని సంతకం. అర్థం తెలియని వ్యర్థ సంతకం. అదే విధంగా పాటించే వీలు లేకపోయినా ప్రతిజ్ఞ మొత్తాన్ని కంఠస్థం చేశారు. రుణం పొందడానికి దారిని ఏర్పాటు చేసుకున్నారు.

గ్రూపుని బట్టి, గ్రూపులోని సభ్యుల సంఖ్యను బట్టి వారు చేపట్టబోయే పనిని బట్టి మూడు గ్రూపుల వారికి సంస్థల తరుపున వచ్చిన సార్లు రుణాలు ఇచ్చారు. ఇక రుతువులతో సంబంధం లేకుండా చుక్క చెమట చిందకుండా, ఆ రుణాల మీద వచ్చే వడ్డీల్ని క్రమం తప్పకుండా వసూలు చేసుకోవడానికి వీలుగా ఏవేవో కాగితాలపై అందరిచేత సంతకాలు చేయించారు. కసాయి వాడిని నమ్మి గొర్రె వెళ్లినట్లు అందరూ కళ్లు మూసుకుని సంతకాలు చేశారు. తమ జీవితాలని తాకట్టు పెట్టారు.

ఈ రుణ సంస్థలన్నీ "పేద మహిళలకే మేం ఋణాలిస్తాం." అని పైకి చెప్పుకున్నా వాటి అసలు ఉద్దేశం మాత్రం అంతులేని లాభాలను పొందడమే. చడి చప్పుడు లేకుండా పేదల స్వేదాన్ని జుర్రుకోటమే. అందుకు ఆడవాళ్లయితే బాగా అనువుగా వుంటారు. సంసార చక్రంలో ఆర్థిక బంధాలలో, సామాజిక కట్టుబాట్లలో ముందు బందీ అయ్యేది స్త్రీలే కదా!

ప్రతివారం అన్ని గ్రూపులకు చెందినవాళ్లు బిల్డింగ్ దగ్గర సమావేశ మవుతున్నారు. వారం వారం క్రమం తప్పకుండా కిస్తీలు కడుతున్నారు. వీటితో తమకేమీ సంబంధం లేనట్టు రోజులు వస్తున్నాయి. పోతున్నాయి. కానీ అవన్నీ ఒకేరకంగా లేవు. కొన్ని కసిరి బుసకొడుతున్నాయి. మరికొన్ని కాటేసి గాయపరుస్తున్నాయి. ఇంకొన్ని గాయాలకు మందు పూసి ఓదారుస్తున్నాయి.

ఈ వారం రమణమ్మ కిస్తీ కట్టలేకపోయింది. నిబంధనల ప్రకారం ఒక గ్రూపులో ఎవరైనా డబ్బులు చెల్లించ లేకపోతే దానికి మిగిలిన వాళ్లంతా బాధ్యత వహించి ఆ డబ్బులు చెల్లించాలి. అప్పటి వరకూ అందరూ అక్కడే వుండాలి. అదేవిధంగా, ముందుగా అనుకున్న సమయానికే అందరూ రావాలి. అలా రాలేని వాళ్లు అపరాధ రుసం (ఫైన్) చెల్లించాలి. ఈ రోజు ఆలస్యంగా వచ్చిన సింగమ్మ, బోడెమ్మ, ముత్యాలు అదేపని చేశారు.

"ఏమ్మా... ఈ వారం కూలి పని దొరకటం కూడా చానా కష్టంగా వుంది. దీనికి తోడు ముసురుకి ఇంట్లో అందరూ మూలన పడ్డారయ్యా. ఈ ఒక్క వారం ఓపిక పట్టండయ్యా. వచ్చేవారం మొత్తం డబ్బులు ఇచ్చేత్తానయ్యా." దీనంగా వేడుకొంది.

"డబ్బులివ్వక ముందు ఒకరకం కథలు చెబుతారు. డబ్బులిచ్చిన తరువాత ఇంకోరకం కథలు చెబుతారు. మీరు చెప్పే కథలన్నీ వినే తీరికా, ఓపికా మాకు లేవు. మీరేం చేస్తారో మాకు తెలీదు. మీరెక్కడ తెస్తారో, ఎలా తెస్తారో కూడా మాకనవసరం. తక్షణమే డబ్బులు కట్టి ఇక్కడ నుండి కదలండి." హుకుం జారీ చేశారు.

రమణమ్మ పెను తుపానుకి విలవిల్లాడే చెట్టులా వుంది. ఈ తుఫాను హోరు, జోరు రెండూ తగ్గేట్టు లేదు. కూకటి వేళ్లతో పెకిలించేదాకా. మొన్నటి వారం విమల, నిన్నటి వారం బుజ్జి, ఈ వారం రమణ, రేపు ఎవరో? ప్రతి వారం ఎవరో ఒకరు ఈ తుపానులో చిక్కి అల్లాడిన వాళ్లే. వీళ్లకి మాములుగా వచ్చే తుపానుల్ని ఎదుర్కొనే ధైర్యమైతే వుంది. ఎందుకంటే వాటి వల్ల ఇళ్లు పోతాయి. చెట్లు కూలతాయి. పొలాలు నాశనం అవుతాయి. అంతే కానీ ఈ తుపాను వలన మాత్రం బతుకుటు బజారు పాలవుతాయి. పరువు, ప్రాణాలు రెండూ గాల్లో కలిసిపోతాయి. అందుకే వీళ్లంతా గడగడ వణికి పోతుంటారు.

"ఆమె చెప్పేది నిజమేనయ్యా. ఈసారికొదిలెయ్యండి. వచ్చేవారం కడతది." మిగిలిన సభ్యులు ఆమె తరుపున బతిమాలారు.

"అలాగే మీరంతా చెబుతున్నారు కాబట్టి వదిలేస్తున్నాం. మీరు కూడా ఒక విషయం గుర్తుంచుకోండి. మీలో ఎవరైనా డబ్బులు చెల్లించలేకపోతే వారిని మందలించే అధికారం, దండించే అధికారం మీకుంది. అలాగే వాళ్లింట్లో వున్న వస్తువు లేవైనా తెగనమ్మి బాకీ చెల్లించే హక్కు కూడా మీకుంది. కాబట్టి వచ్చేవారం ఎలాగైనా చెల్లించాలి. లేకపోతే జైలుకి వెళ్లాల్సి వస్తుంది. జాగ్రత్త" హెచ్చరించి వెళ్లారు.

తీసుకున్న బాకీ కాస్తా, అవసరాలకి, అనారోగ్యాలకి, పాత అరువులకి సరిపోయింది. ఈ కొత్త అప్పు తీరేదెలా? ఆ పల్లెలో ఎవరికీ సాగు చెయ్యటానికి సెంటు భూమి లేదు. కొలువు చేయడానికి చదువు లేదు. వ్యాపారం చేయడానికి కిటుకులు తెలీవు. వాళ్లకి తెలిసింది. ఒక్కటే రెక్కలు ముక్కలు చేసుకొని డొక్కలు నింపుకోవడం. రమణమ్మ యాంత్రికంగా ఇంటికి చేరింది. ఇంటి ముందు నిలబెట్టి వున్న నులక మంచం వాల్చుకొని, దాని మీద కూలబడింది. ఆమె చెవుల్లో సంస్థ వాళ్లు చెప్పిన మాటలే గింగిరాలు తిరుగుతున్నాయి. ఆమె మనసు పరిపరి విధాలుగా ఆలోచిస్తుంది. అలా ఆలోచిస్తూనే యధాలాపంగా తన ఎదురుగా వున్న ముళ్ల పొదలవైపు చూసింది. సాలెగూడు. ఇంతకు ముందు తను చూసిన సాలెగూడు. చెక్కు చెదరకుండా వుంది. అది ఇంకా బలంగా అన్ని వైపులకి అల్లుకొని పెద్దదిగా వుంది. కాని అక్కడ మంచు ముత్యాలు లేవు. ఇంద్రధనుస్సులోని రంగులూ లేవు. చనిపోయిన అనేక చిన్న చిన్న కీటకాలతో అదొక శ్మశాన వాటికలా వుంది. చాలా ఆశ్చర్యం వేసింది. దాని దగ్గరకెళ్లి చూడాలన్న ఆసక్తి కలిగింది. దీని వలన అప్పటి వరకు ఉక్కిరి బిక్కిరి చేసిన ఆలోచనలన్నీ కొద్దిసేపు మరుగునపడ్డాయి. చివాలున లేచి దానికి దగ్గరగా వెళ్లి నిలబడింది. అప్పుడే పడి చిక్కుకున్నట్లుంది ఈగ ఒకటి బయట పడటానికి రెక్కలతో కొట్టుకుంటూ గిజగిజ లాడుతుంది. అది కదిలే కొద్దీ, దారులన్ని రెక్కలకు చుట్టుకొని, కదలనీకుండా చేస్తున్నాయి. గూడు చివరన ఒక మూల పొంచి వుంది. సాలె అరుగు సిద్ధంగా వుంది.

తన పరిస్థితి, ఈగ పరిస్థితి ఒక్కటేనని నిర్ధారించుకుంది. సమావేశాలు ఏర్పాటు చేయడం, గ్రూపులు చేయడం ప్రతిజ్ఞ చేయించడం, సంతకాలు నేర్పించడం ఇదంతా ఆహారం కోసం సాలెపురుగు నిర్మించుకున్న సాలెగూడు వంటి పన్నాగం అని తలపోసింది. అప్పు తీసుకొనే వరకు వాళ్లు చెప్పిన మాటలు, ప్రవర్తించిన తీరు మొత్తం, తాను మొదట చూసిన మంచు ముత్యాలు, ఇంద్రధనస్సు రంగులు వంటివేనని అనుకుంది. సన్నటి దారపు పోగులు వంటి నిండా చుట్టుకొని నిశ్చలంగా పడి వుంది. ఈగ వెంటనే సాలె అరుగు తీగల్లాంటి దారాల మీదుగా చకచకా వచ్చి నోటితో దాన్ని పట్టి, ఆర్చుకొని, ఆర్చుకొని దాని దేహంలోని సారాన్నంతా పీల్చుకుంటూ వుంది. అది నేరుగా తన శరీరాన్నే పట్టుకొని, నెత్తురంతా తాగేస్తున్నట్లు అనిపించింది రమణమ్మకి. తన ప్రాణాల్ని తోడేస్తున్నట్టుగా బాధపడింది. ఆ బాధ గుండెను తాకింది. ఆ గుండె కన్నీరుగ కరిగింది. ఆ కన్నీరు ఆమె చెక్కిళ్ల పై సెలయేరై పారింది. ఆ ప్రవాహంలో ఆ గూడు కొట్టుకొని పోయింది. అమాంతం మింగేస్తున్నట్టు వచ్చింది. రాత్రి చుక్కలన్నీ వెక్కిరిస్తున్నట్టు చూస్తున్నాయి. విషాదగీతంలా మెల్లగా తాకుతోంది పిల్లగాలి. కంటిపాపకు నిద్ర దూరమయింది. రమణమ్మ దుఃఖ దేవతలాగ తన భర్త మంచం దగ్గర కూర్చుంది.

"ఎటన్నా ఎల్లిపోదాం" సన్నగా వణుకుతున్న గొంతుతో మెల్లిగా అన్నాడు.

"ఇంత రేతిరా? యాడికెల్దాం?" అని అడగాలనిపించలేదు ఆమెకు. పైగా ఆ మాటలు ఆమెకు వెలుగు రేఖలై కనిపించాయి. ఆ వెలుగులోనే ఆమె ఒక దారి కనుగొంది. ఆ దారినే ఆమె స్పష్టంగా చూస్తుంది.

ఆ రాత్రి ఇంటికి తాళం వేసి, ఎవ్వరికంటా పడకుండా కుటుంబంతో సహా పారిపోయారు. తెల్లారే సరికే ఈ వార్త పల్లెంతా పాక్కింది. గ్రూపు సభ్యులంతా చేతులు నలుపుకుంటున్నారు. అప్పుడు వాళ్లకి సంస్థ కట్టబెట్టిన అధికారాలు, హక్కులు గుర్తుకొచ్చాయి. వెంటనే "వాళ్లు ఎక్కడికి వెళ్లుండొచ్చ"ని ఆరా తీసారు. అంతా ఒకటనుకున్నారు. మనిషికి ఇంతని డబ్బులు వేసుకున్నారు. ఒక వాహనాన్ని మాట్లాడుకున్నారు. చుట్టుపక్కల వూళ్ళన్నీ తిరిగి, వెతికి పట్టుకొచ్చారు. మందలించారు. దండించారు. మనిషి కొక మాట అన్నారు. ఆ మాటలు తూటాలై పేలాయి. అవి మనసుని గాయ పరిచాయి. హృదయాన్ని ఛిద్రం చేశాయి.

చుక్కల్నీ చంద్రుణ్ణీ కప్పేస్తూ, ఆకాశం నిండా నల్లని మబ్బులు కమ్ముకున్నాయి. గాలి జాడ తెలీక చెట్లన్నీ విగ్రహాల్లగా నిలబడ్డాయి. రమణమ్మ భర్త దగ్గు జ్వరం మందు వేసుకొని మగతగా పడుకున్నాడు. పక్కనే మంచం మీద లోకం తెలియని పసిపిల్లలు ఇద్దరూ ప్రశాంతంగా, హాయిగా నిద్రపోతున్నారు. రమణమ్మ ఋణబంధాల్ని తెంచుకోలేక, అనుబంధాల్ని, పేగుబంధాల్ని బలవంతంగా తెంచుకొని దూరంగా వెళ్లింది. ఎవ్వరికీ కనబడనంత దూరంగా, ఎవ్వరూ రాలేనంత దూరంగా తాను మళ్లీ తిరిగి రాలేనంత సుదూర లోకాలకు వెళ్లి పోయింది. ★

ఆదర్శం

ఆదర్శనీయుడైన ప్రజాప్రతినిధి



ఆయన 84 ఏళ్ల వృద్ధుడు. బీహార్‌వాసి. శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ఆ రాష్ట్ర హోంశాఖామంత్రినే ఓడించిన ఘటికుడు. రెండుసార్లు ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రజానాయకుడు. వయోభారం కారణంగా రిక్షాలో శాసనమండలికి వెళ్లే... ఒక్క గదిలో నివసించే సామాన్యుడు. ప్రజల్లో ఇట్టే మమేకమయ్యే మనిషి. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమర యోధుడు. అన్నిటినీ మించి మార్క్సిస్టు పార్టీకి చెందినవాడు. ఆయనే వాసుదేవ్ సింగ్.

మార్క్సిస్టు పార్టీకి చెందిన ఎనభైనాలుగేళ్ళ వాసుదేవ్ సింగ్ దర్భాంగా ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి రెండవసారి శాసన మండలికి ఎన్నికై బాధ్యతలను నిర్వహిస్తున్నారు. బీహార్ శాసనసభ భవన సముదాయంలో సైకిల్ స్టాండ్ కొన్ని సంవత్సరాల క్రితం వరకు ఎత్తివేయకుండా వుండడానికి ఆమోదం లభించిందంటే అందుకు ఆయనే కారణం. ఈ వయసులో సైకిల్ తొక్కే ఓపిక ఆయనకు లేకపోయింది. కనుకనే, సమావేశాలున్నపుడు రిక్షాలో వెళ్ళడం అలవాటు చేసుకున్నారు. ఆ సమయంలో వాసుదేవ్ సింగ్ తనను తాను శాసన మండలి సభ్యునిగా చెప్పుకున్నప్పటికీ నమ్మకం కుదరని పోలీసులు సభా ప్రాంగణంలోకి ఆయనను రానివ్వకుండా గేటు వెలుపలకు నెట్టివేయాలని చూశాడు. పాపం అతను మాత్రం ఏం చేస్తాడు. విలాసవంతమైన కారుల్లో వచ్చే శాసన సభ్యులే కాపలా పోలీసులకు తెలుసు. కనుకనే ఎంఎల్‌సీనని చెప్పుకున్నప్పటికీ వాసుదేవ్ సింగ్‌ను నమ్మలేదు. పోలీసుల అఘాయిత్యానికి ఆయన కిందపడి పోయాడు. ఈ సంగతి తెలుసుకున్న ముఖ్యమంత్రి ఆయనకు క్షమాపణలు తెలిపి, గేటునుంచి సభా భవనం వద్దకు ఆయనను తీసుకు వచ్చేందుకుగాను అప్పటినుంచి ప్రత్యేక ఏర్పాట్లు చేశాడు.

దీనంతటినిబట్టి వాసుదేవ్ సింగ్ వినయశీలుడు, నిర్భీతుడు, ప్రజా పోరాటయోధుడన్న విషయం తేటతెల్లమవుతున్నది. అదృష్టవశాత్తు ఆయనలోని ఈ గుణాలన్నిటినీ నేను ప్రత్యక్షంగా చూడగలిగాను. ఎన్నికల ప్రచార సమయంలో రిక్షా, ఆటో లేదా డొక్కు బస్సులోనే మా ప్రయాణం. ఇలానే పాట్నా నుంచి మోతిహారి వరకు తిరిగాము. నాతోపాటే మరో పార్టీ నాయకుడు కూడా ఉన్నాడు. వాసుదేవ్‌జీ కోసం మేము మెల్లగా నడవవలసిన అవసరం ఎన్నడూ కలగలేదు.

జనాలలో ఆయన పలుకుబడి అపారం. ఇరుగుపొరుగు నియోజక వర్గాల నాయకులు ఎన్నికల ప్రచారానికి ఆయన రావాలని కోరేవారు.

బెగుసరాయ్‌లోని వాసుదేవ్‌పూర్ చందాపూర్ గ్రామంలో జన్మించిన వాసుదేవ్ సింగ్ అతి పిన్న వయసులోనే 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడు కామ్రేడ్ బ్రహ్మదేవ్‌తో ఆయనకు పరిచయం ఏర్పడింది. ఇతనిపై బ్రిటిష్ ప్రభుత్వం 'కనిపిస్తే కాల్చివేత' ఉత్తర్వులను జారీ చేసింది. బ్రహ్మదేవ్ నేతృత్వంలో కమ్యూనిజం గూర్చి తెల్సుకున్న వాసుదేవ్ 1952లో కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. పార్టీలో చీలిక అనంతరం మార్క్సిస్టు పార్టీలో చేరి ఇప్పటికీ తన కృషిని కొనసాగిస్తున్నాడు. వాసుదేవ్ కుటుంబం పేదది కావటంతో ఆయన హైస్కూల్ విద్యను దాటి వెళ్ళలేక పోయాడు. కలిగిన వారి పిల్లలకు ప్రైవేటులు చెప్పి తద్వారా వచ్చిన డబ్బుతో తన చదువు సాగించాడు. ఆరకంగా ఆయన బడి పంతులుగా కూడా పనిచేశాడు.

రాజకీయాల విషయానికి వస్తే, బీహారీ ప్రాథమికోన్నత ఉపాధ్యాయ సంస్థ (బిఎస్‌టిపి) కింద ఆయన ఉపాధ్యాయులను సంఘటిత పరచాడు. ఆ సంస్థకు బెగుసరాయ్ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలను నిర్వహించాడు. ఉద్యోగాన్ని విడచిపెట్టి యూనియన్ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యాడు. మార్క్సిస్టు పార్టీ తరపున 1980లో బెగుసరాయ్ అసెంబ్లీ నియోజక వర్గంలో పోటీచేసి 2,500 ఓట్ల తేడాతో ఓడిపోయాడు. మరలా 1990లో పార్టీ అభ్యర్థిగా పోటీచేశాడు. ఈసారి రాష్ట్ర హోంమంత్రిని ఓడించి విజయం సాధించాడు. 1990-95 మధ్య శాసన సభ్యునిగా బాధ్యతలను నిర్వహించాడు. ఈ తరుణంలో ఆయన నిరాడంబరతా, శాసన సభలో వివిధ అంశాలను లేవనెత్తిన తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నది. ఆ తరువాత 1996లో నాలుగు జిల్లాలతో కూడిన దర్భాంగా ఉపాధ్యాయ నియోజక వర్గం నుంచి ఎంఎల్‌సిగా ఎన్నికయ్యారు. ఆయనకున్న ప్రజాదరణా, ఉపాధ్యాయులలో ఆయనకున్న గౌరవం కారణంగా ఈ నియోజక వర్గం నుంచి 2002, 2008లో ఎంఎల్‌సీగా ఎన్నికయ్యారు.

పాట్నాలోని బిఎస్‌టిపి భవనంలోని ఒక గదిలో వాసుదేవ్ నివాసం. ఏవైనా పనులుండి రాజధానికి వచ్చే ఉపాధ్యాయులు కూడా ఆయనతో పాటే ఆ గదిలోనే ఉంటూ ఉంటారు. ఆయన మంచం మీదకూడా పుస్తకాలూ, పేపర్లు నిండివుంటాయి. ఆయనకున్న విపరీతమైన పఠనాభిలాష దీనివల్ల తెలియగలదు. కుటుంబం గురించి అడిగినపుడు తనకున్న ఒకేఒక్క కుమారునితో చాలా కాలంగా సంబంధాలు తెగిపోయాయని చెప్పాడు. తన తండ్రి శాసన సభ్యునిగా ఉండికూడా తనకు ఎలాంటి బతుకుదారీ చూపలేదన్న కోపం కుమారునికి ఉన్నట్లు ఆయన చెప్పాడు. ప్రస్తుతం ఈ కుమారుడు బెగుసరాయ్‌లోనే క్లర్కుగా జీవిస్తున్నాడు. కోడలు కూడా అక్కడే ఒక కళాశాలలో క్లర్కుగా పనిచేస్తున్నది. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నప్పటికీ పార్టీ ప్రమాణాల మేరకు ప్రభుత్వం ఇచ్చే స్వాతంత్ర్య సమర యోధుల పెన్షన్‌ను తీసుకోవటం లేదు. పార్టీ ఆదేశాల ప్రకారం ప్రజాప్రతినిధులు చెల్లించవలసిన లెవీలను క్రమం తప్పకుండా చెల్లిస్తాడు.

కమ్యూనిస్టుగా ఉండటం అంటే జీవిత పర్యంతం సాగే ఒక క్రమం. కామ్రేడ్ తత్వం లేకుండా పార్టీలో సభ్యత్వం తీసుకున్నంత మాత్రాన ఎవరూ కమ్యూనిస్టు కాజాలరు. మంచి కమ్యూనిస్టుగా ఉండటానికి నిరంతరం ప్రయత్నించాలి. ఇదే పార్టీ సభ్యులకు వాసుదేవ్ సింగ్ ఇచ్చే సలహా.

-ఎన్.ఎస్.అర్జున్

అస్తిత్వవాదాలపై అవగాహన



అస్తిత్వ రాజకీయాలు, వ్యాస సంకలనం, పేజీలు-103, ధర: 40/-, ప్రతులకు: ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు.

నీవెవరో నీ వర్గం ఏమిటో తెలుసుకోకపోతే దోపిడీ వర్గాల పీడనకు గురి కాకతప్పదని చరిత్ర అనుభవాలన్ని చెబుతున్నాయి. స్వీయ అస్తిత్వం పట్ల సరైన అవగాహన, ఆచరణకు మార్గదర్శకమవుతుంది. నీవెవరో తెలుసుకోలేవన్న మాటతోనే తరతరాలుగా మెట్టవేదాంతాలు బోధించి అశేష జన బాహుళ్యాన్ని నిర్వీర్యం చేశారు. ప్రపంచాన్ని పరిపరివిధాల నిర్వచించడం గాక దాన్ని మార్చడమే అసలు సంగతి అని మార్క్స్ చెప్పిన తర్వాతే మానవాళి మహాప్రస్థానం మలుపు తిరిగింది. మార్క్సుకు ముందూ తర్వాత కూడా దోపిడీ వర్గాల ప్రయోజనాలకు భంగం కలిగించిన విధంగా వర్గపోరాట సారాన్ని దెబ్బతీసే రకరకాల వాదనలు సిద్ధాంతాలు పెట్టుబడిదారులు చలామణిలోకి తెచ్చారు. 1991లో సోవియట్ విచ్ఛిన్నమైన తర్వాత సామ్యవాద సిద్ధాంతంపై దాడి తీవ్రతరమైంది. అస్తిత్వమే అన్నిటికీ మూలమనే వాదన వాటిలో బలమైంది. అన్నిటికన్నా కీలకమైన వర్గ దోపిడిపై పోరాటాన్ని నొక్కి చెప్పకుండా కుల మత ప్రాంతీయ అస్తిత్వాలే అన్నిటినీ నిర్ణయిస్తాయనే వాదనకు పాలక వర్గ భాష్యకారుల నుంచి బడా మీడియా నుంచి విపరీతమైన ప్రచారం లభిస్తున్నది. సామాజిక అణచివేతకు కారణమైన కుల పీడన లింగ వివక్షలను గట్టిగా ప్రతిఘటించవలసిందే. ప్రాంతీయ అసమానతల వంటి విషయాలను తప్పక పట్టించుకోవలసిందే. కాని ఆ పేరుతో అందరూ కలసి పోరాడవలసిన అవసరాన్ని గుర్తించకపోతే పాలక వర్గాలకు అంతకన్నా కావలసింది వుండదు. ఈ కారణం వల్లనే సామ్రాజ్యవాద అనుకూల శక్తులు, పలు ఎన్‌జివోలు రకరకాల తర్కాలతో దీన్నే ముందుకు తెస్తున్నాయి. ప్రపంచంలో అనేక దేశాలలో జాతి కలహాలు అంతర్యుద్ధాలు చూస్తున్నాం. మన దేశంలోనూ అలాంటి మాటలు వింటున్నాం. కులవివక్షపై పోరాడేందుకు బదులు అధికార పదవులలో వాటా సంపాదించడమే ఘన కార్యమన్న రీతిలో మరిన్ని వాదనలు వినిపిస్తున్నాయి. ఆధునికానంతర వాదం పేరుతో మరికొందరు అసలు సిద్ధాంతాలకు (మహా కథనాలకు) కాలం చెల్లిపోయిందనే విపరీత సిద్ధాంతంతో వీరంగం తొక్కుతున్నారు. సమయం సందర్భం చారిత్రిక నేపథ్యం తదితరాలను దృష్టిలోకి తీసుకోకుండా పాక్షిక వాదాలతో గందరగోళం సృష్టిస్తున్నారు. దోపిడీపై పోరాటాన్ని, సామాజిక న్యాయంకై సమరాన్ని మేళవించాలంటే ఈ పూర్వాపరాల అవగాహన చాలా అవసరం. అస్తిత్వ వాదనలు అనే ఈ పుస్తకంలో ప్రకాశ్ కరత్, బి.వి.రాఘవులు, వి.శ్రీనివాసరావు, ఎం.వి.ఎస్ శర్మ వంటివారు రాసిన వ్యాసాలు దీనికి సంబంధించిన వివిధ కోణాలను విశదం చేస్తాయి. దీంతోపాటే జేమ్స్ పెట్రాస్ వ్యాసం అంతర్జాతీయ భూమికను కళ్ల ముందుంచుతుంది. కొద్ది కాలంలోనే రెండు ముద్రణలు పొందడం దీని విశిష్టతకు ఒక గీటు రాయిగా చెప్పొచ్చు. సామాజిక సమస్యలపై కమ్యూనిస్టుల ఆలోచనలేమిటో తెలుసుకోకుండానే కొందరు పెంచుకున్న దురభిప్రాయాలకు కూడా ఈ వ్యాస సంకలనం సమాధానమిస్తుంది.

కొత్త పుస్తకాలు

మనిషిని చేసి.. మాట నేర్పిన శ్రమ

నరుడు వానరుడైన క్రమంలో శ్రమపాత్ర ఫ్రెడరిక్ ఎంగెల్స్ పేజీలు-16, ధర: 10/-, ప్రతులకు: ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు.

ఈ ప్రకృతిని ప్రపంచంగా నిర్మించింది శ్రమ మాత్రమే. లేకపోతే నేటి ఆధునిక ప్రపంచం బదులు అడవులు, నదులు, కొండలే వుండేవి. వాటిలో జంతువులే సంచరిస్తుండేవి. అందుకు భిన్నంగా హిమాలయాన్ని కూడా అధిరోహించి చంద్రమండలాన్ని కూడా చుట్టి రాగలిగిన స్థితికి మానవులు చేరారంటే దాని వెనక గొప్ప పరిణామక్రమం వుంది. ఈ మానవ మహా ప్రస్థానంలో ఏకైక అంతస్సూత్రం శ్రమ. ఈ మానవ రూపం కోసం జరిగిన పరిణామం ఎంతో అని దాశరథి రాసిన గీతానికి భాష్యం మానవ శ్రమ మాత్రమే. ప్రతికూల ప్రకృతి పరిస్థితుల మధ్య తమ మనుగడ కోసం జీవరాశులు చేసిన పోరాటంలోనే పరిణామ క్రమం కొనసాగింది. ఆ క్రమంలో అనేక దశలు గడిచి ఆఖరుకు నర వానరాలు ఉద్భవించాయి. ఈ నరవానరాలు చాలా ప్రాథమిక వస్తుజాలాన్ని తయారు చేసుకోవడానికి చేసిన తొలి ప్రయత్నంలోనే నాలుగు కాళ్లలో రెండు క్రమేణా చేతులుగా మారి అందులోనూ బొటన వేలు విడిపోయింది. నాలుగు ముక్కల్లో చెప్పుకునే ఈ పరిణామం పూర్తి కావడానికి మాత్రం వేల ఏళ్లు పట్టింది. మార్క్సిస్టు మహోపాధ్యాయుడు మహా తాత్విక జ్ఞాని ఫ్రెడరిక్ ఎంగెల్సు ఈ పరిణామాన్నే చిన్న పుస్తకంగా 1876లో జర్మన్ భాషలో రచించాడు. ఈ చిన్న పుస్తకం వాస్తవానికి గొప్ప వెలుగు దివ్వె. ఇన్నేళ్లలోనూ ప్రపంచ భాషలన్నిటిలో లక్షల ప్రతులు ముద్రించబడి మార్క్సిస్టు గతితర్కానికి ప్రాథమిక గ్రంథంగా నిలిచింది. చాలా కాలం తర్వాత దీని పునర్ముద్రణ ఇప్పుడు సరికొత్త ముఖచిత్రంతో వెలువడింది. సమాజం పట్ల ప్రకృతి పట్ల శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలనుకునే ప్రతివారూ తప్పక చదవ దగిన పెద్ద బాలశిక్ష ఈ పుస్తకం అనడంలో అతిశయోక్తి లేదు.

గురజాడ గురుజాడలు



దీపధారి గురజాడ డా॥రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి పేజీలు-96, ధర: 35/-, ప్రతులకు: ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు.

అడుగు జాడ గురజాడది అని రాసింది మహాకవి శ్రీశ్రీ అయినా ఆ భావం అభ్యుదయ వాదులందరిదీ. సనాతన కుటుంబంలో పుట్టినా ఛాందసాలను ప్రతిఘటించిన సాహసికుడు, రాజాస్థానంలో కొలువు చేసినా రాజభక్తిని గాక దేశభక్తిని చాటిన దార్శనికుడు గురజాడ. మరీ ముఖ్యంగా కరుడుగట్టిన మూఢనమ్మకాలను మొదలంటా పెకిలించి మహిళల పక్షాన గళమెత్తిన సహృదయుడు. సామాజిక న్యాయ యోధుడు. అలాంటి వారిని గురించి ప్రతి తరంలోనూ పునశ్చరణ చేసుకోవడం తప్పక జరగాల్సి వుంటుంది. ప్రముఖ సాహిత్యవిమర్శకుడు, రచయిత రాచపాళెం చంద్రశేఖరరెడ్డి రాసిన 'దీపధారి గురజాడ' పుస్తకం మరోసారి ఆ మహా రచయిత విశిష్టతను విశ్లేషణాత్మకంగా పాఠకులకు తెలియజేస్తుంది. దాదాపు వంద పేజీలలోని మొత్తం 13 వ్యాసాలలో రాచపాళెం గురజాడ చారిత్రిక స్థానాన్ని శక్తివంతంగా నిరూపించారు. అంతేగాక ఆయనపై దాడి చేసే రకరకాల వక్ర భాష్యకారులకు గట్టి సమాధానాలూ ఇచ్చారు. సహజంగానే ఈ సంకలనంలో కన్యాశుల్కంపైన గిరీశం మధురవాణి పాత్రలపైన ప్రత్యేక వ్యాసాలున్నాయి. అది గాక విద్యా విధానం గురజాడ రచనలో ఎలా చిత్రితమైందో కొత్త కోణం నుంచి పరిశీలించి సమాచారమిచ్చారు. గురజాడను భావ విప్లవకారుడుగా వర్ణించే వ్యాసం ఆఖరులో వస్తుంది. ఇవన్నీ కూడా సుబోధకంగానూ ఆసక్తికరంగానూ సాగుతాయి. మొత్తం గురజాడ రచనలు చదవలేని వారు వీటిని తిరగేస్తే ఆయన గురించి స్థూలమైన చిత్రం ఏర్పడుతుంది.

-భారతి

రంగులు అద్దుదాం

అబ్బో... ఈ ప్రాణిని ఇలా చూస్తుంటే బోసిగా వుందికదూ. మరైతే ఓపని చేద్దాం. రంగులు తీసుకొని పులిమేద్దాం. అప్పుడు చూడండి మెరిసిపోతుంది.





జవాబు: తాబేలు, ఉడుత, ఏనుగు, ఖడ్గమృగం.

ఏమేం వున్నాయి?

చిన్నారులూ... ఇక్కడో విచిత్రమైన ప్రాణి వుందా! అందులో కొన్ని జంతువుల శరీర భాగాలున్నాయి. వాటిని గుర్తించి ఏవేంటో మీరు చెప్పాలన్నమాట. మా జవాబు మీ సమాధానం ఒకటేనేమో సరిపోల్చుకోండి.

ఇల్లు చేరేదెలా

అసలే డ్రాగన్ బాగా అలసిపోయింది. నడవలేకుంది. ఇంటికెళ్లే దారేమో గజిబిజిగా వుంది. దానికి మీరు కాస్త సాయం చేయొచ్చుగా.



చేపల వేటగాడెవరోచ్!

అవునూ...ఇక్కడ చేపలను పడుతున్నదెవరో మీకేమైనా తెల్సా! తెలీదా? ఎట్లాగబ్బా.. మాక్కూడా తెలీదే. పోనీ ఓపని చేద్దాం. ఇక్కడ 1 నుంచి 40 వరకు చుక్కలున్నాయి కదా. వాటిని వరుసగా కలిపేద్దాం. అదెవరో తెలిసిపోతుంది. మరి పెన్ను తీసుకోండీ.

పప్పీ పేరేంటో...

ఇక్కడ దర్జాగా కూర్చున్న కుక్క పిల్లకు ఓ పేరుంది. అదేంటో మీరు చెప్పాలి. అయితే దానికి క్లూస్ కూడా మేమే ఇస్తాం. పప్పీ పక్కన కొన్ని వస్తువులున్నాయి కదా. వాటి ఆంగ్ల పదాల తొలి అక్షరాలను వరుసగా రాసేయండి. అంతే ... పప్పీ పేరు తెల్సిపోతుంది.







పేపర్ చెట్టు

ఓయ్ నేస్తాలూ... మీకు పేపర్ క్రాఫ్ట్ చేయడమంటే చాలా ఇష్టంకదా. మరి ఇవాళ పేపరుతో చెట్టు చేయడం ఎలాగో నేర్చుకుందామా! అయితే ఒక తెల్లటి పేపర్ పొడవు నోట్బుల్లోది తీసుకోండి. దాన్ని బొమ్మలో చూపించినట్టుగా చుట్టండి. ఇప్పుడు దీనికి ఒకవైపున కత్తెరతో కత్తిరించాలన్నమాట. అయితే మూడు వంతుల పేపర్‌ను వదిలిపెట్టి...మిగతాది కత్తిరించాలి. తర్వాత వాటి మధ్యలో పేపర్‌ను కొంచెం గట్టిగా పట్టుకొని పైకి లాగండి. పొడవుగా వస్తుంది. అంతే చెట్టు రెడీ. కాకపోతే ఇప్పుడు మీరేం చేయాలంటే...కింది భాగంలో చుట్ట చుట్టిన కాగితం ఊడిపోకుండా గమ్ టేప్‌తో అతికించండి చాలు. ఇప్పుడు దీన్ని ఫ్లవర్ వాజ్‌లో పెడితే భలే వుంటుంది. మరి చేసేస్తారా.

ఏంటబ్బా అవి...

అబ్బో...మీకు ఆంగ్ల భాషా పరిజ్ఞానం చాలా ఎక్కువంట కదా. మరైతే ఇక్కడ వున్న జంతువుల పేర్లు చెప్పండి చూద్దాం.





చూసి గీసేయాలి

హాయ్ నేస్తాలూ...ఆర్టిస్ట్ అంకుల్ మీకోసం ఓ జంతువు బొమ్మ వేశాడు. అయితే మీరు కూడా కింద ఇచ్చిన గళ్లలో అచ్చం ఆయన వేసినట్టే వేయాలి. మరి పెన్సిల్ తీసుకొని మొదలెట్టండీ...

మాటల కోట - 30

రూపకల్పన : వెంకట సుబ్బారావు కావూరి

1			2		3		4	5
		6			7	8		
	9			10		11	12	
13			14		15		16	17
		18			19			
20	21		22	23			24	
	25	26				27		
28		29	30		31			32
33			34				35	

అడ్డం :

1. తోడు, రెండు (2)
2. తోటకెళ్లావా? కాయ తెచ్చావా? అంటూ చిన్నారి ప్రశ్నించే చిట్టి (3)
4. పంటను నూర్చే ప్రాంతం, కల్వానికి వికృతి (2)
6. ఈత, తాటి చెట్ల నుంచి ఊరే మత్తు పానీయం (2)
7. కళ్లు తప్ప మిగతా అవయవాలన్నీ పనిచేసే అవస్థ (2)
9. గాలి లేనప్పుడు వాతావరణ స్థితి (2)
11. ప్రమాదం (2)
13. బియ్యానికి మూలం (2)
14. గుర్తు లేకపోవడం (3)
16. అధికము, చాలా (2)
18. కూరగాయలతో చేసేది (2)
19. సర్దుబాటు (2)
20. ఆకు (2)
22. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు తొలగించిన గ్రామ రెవెన్యూ అధికారి (3)
24. తెలుసుకోవడం (2)
25. నేరుగా విత్తడం కాకుండా నాట్లు వేయాలంటే ఇది కావాలి. ఇది పోసినవాడే నీరూ పోస్తాడని తెలుగు సామెత (2)
27. లావుపాటి తాడు (2)
29. అందరూ బయటకు వెళ్తుంటే ఇంటికి వేసేది. పాటకు ఇది వేస్తేనే వినసొంపు (2)
31. వయస్సు (2)
33. రోజు (2)
34. రంభ, ఊర్వశి, తోడు, నర్తకి, విశ్వామిత్రుడి తపస్సును భగ్నం చేసిన నాట్యగత్తె (3)
35. కొత్తది (2)

నిలువు

1. బకాయిని రాబట్టుకునేందుకు అధికారికంగా వస్తువులను స్వాధీనం చేసుకోవడం (2)
2. రంధ్రం, తూటు, కంత (2)
3. చూసి, ప్రసవించి, ఈని (2)
5. కింద నుంచి పైకి పోయిన గుంత, పరిసరాల కన్నా ఎత్తు తక్కువ ప్రాంతం (2)
6. బాబాయి, చిన్నాన్న, పొట్టిదయిన కక్కాయి (2)
8. పైకి వేసిన గుర్తు (2)
9. గొంతుకు తాడు బిగించి వేసే మరణ శిక్ష/ ఆత్మహత్య (2)
10. నక్షత్రం, నటి/నటుడు (2)
12. ఇంటి పై భాగం పైకే పోయింది. పానీయాలు తాగే పింగాణి పాత్రకూడా (2)
13. అతివృష్టి అయితే ఇది తప్పదు (3)
14. మురికి అంటుకోవడం. ఇది మంచిదేనంటూ ఓ సబ్బు ప్రకటన వినలేదూ? (3)
15. పూర్వకాలపు, పురాతన కథ, భారత, రామాయణాలను ఇలా అంటారు (3)
17. పెద్ద ఎన్టీఆర్ జోడు పాత్రల సినిమా, భీముడు తోడు కింద నుంచి పైకి (3)
21. పైకి పాకిన సన్నటి రంధ్రం, చిల్లి, బొక్క (2)
23. సూర్యుడు (2)
24. అడ్డం 20 వ్యవహారం (2)
26. కింద నుండి వేసిన రోడ్డుపై పరిచే నల్లటి పెట్రోలియం పదార్థం (2)
27. ఎండిపోయిన చెట్టు (2)
28. కింద నుంచి 33 అడ్డమే. ఎద్దు. శివుని వాహనం. నంద్యాల దీని పేరుమీదే పుట్టింది (2)
30. వ్యవహారంలో భాజాభజంత్రీ (2)
31. పక్షులకు ఇవే వెంట్రుకలు ఏకవచనంలో (2)
32. ఇది కాకినాడ ప్రత్యేక వంటకం (2)

మాటలకోట - 29 జవాబు

1 బెం	2 డ	కా	3 య		4 చు	ట్ట	5 రి	6 కం
7 గ	కొం		8 పా	9 క్షి	కం		10 నా	చు
ఊ		11 ఏ		ప		12 గ		కం
13 రు	14 స	రు	15 స		16 గు	ణ	17 పా	ఠం
	వా		18 వా	ద	న		ప	
19 బొ	రి	20 య	లు		21 పం	22 ట	పా	23 లం
మి		ఛా		24 కు		మూ		గా
25 క	26 డ		27 తు	చ్చు	28 డు		29 వే	రు
30 లు	క	లు	క		31 న	బ	లం	ఆ

కాకమ్మ ఉపాయం

అనగనగా ఓ కాకుల జంట వుండేది. అడవిలో మాంచి గుబురు చెట్టు వాటి నివాసం. చిటారుకొమ్మన గూటిలో సంతోషంగా కాలం గడిపేవి. అయితే పాపం ఆడకాకికి పిల్లలు లేరన్న దిగులు వుండేది. ఎలాగైతేనేం! గుడ్లుపెడుతుంది. వాటిని ఎంతో అపురూపంగా చూసుకునేవి రెండు కాకులూ. వాటిని పొదిగి పిల్లలయ్యాక అలా పెంచాలి...ఇలా పెంచాలి అని బోలెడన్ని కలలు కనేవి. ఎప్పటిలాగే ఆరోజు కూడా ఆహారానికి బయటికెళ్తాయి. తీరా వచ్చేసరికి ఖాళీ గూడు వెక్కిరిస్తూ కనిపిస్తుంది. రెండూ ఎంతగానో దుఃఖిస్తాయి. తమ కలలన్నీ కల్లలైనందుకు విపరీతంగా ఏడుస్తాయి. ఈసారి కాకమ్మ గుడ్లు పెడితే జాగ్రత్తగా కాచుకోవాలనుకొంటాయి.

♦♦♦

రెండోసారి కాకమ్మ గుడ్లు పెట్టినప్పుడు ఆ జంటే కాక ఇరుగుపొరుగు కాకులు కూడా చాలా సంతోషిస్తాయి. వాటికి కలగబోయే పిల్లల గురించి గొప్పగా చెప్పేవి. ఎప్పటిలాగే కాకులు రెండూ ఆహారానికి వెళ్లి తిరిగి వచ్చేసరికి గుడ్లు మాయం. ఇదంతా ఎవరి పనో తెలుసుకోవాలని రెండు కాకులూ గట్టిగా నిశ్చయించుకొంటాయి. అందుకు తోటి కాకులు కూడా సాయం చేస్తానంటాయి.

♦♦♦

ముచ్చటగా మూడోసారి కాకి గుడ్లు పెట్టినప్పుడు ... అసలు సిసలు పరీక్ష మొదలౌతుంది. ఒక కాకి ఆహారం తేవడానికి వెళితే... రెండవ కాకి గుడ్లకు కాపలా వుండేది. అయితే దూరంగా వున్న చెట్టుమీద నిలబడి కాపలా కాస్తుంది. ఓరోజు చెట్టు కింద పుట్టలోంచి ఒక పెద్ద పాము మెల్లగా పైకి రావడం గమనిస్తుంది కాకమ్మ. అది తన ప్రియమైన గుడ్లను తినడానికే వస్తోందని తెలియడానికి ఎంతోసేపు పట్టలేదు. కానీ దాన్ని ఎదిరించే శక్తి తన దగ్గర లేదు. అదేమో బ్రహ్మరాక్షసిలాగా ఇంత పెద్దగా వుంది. ఏం చేయాలో తోచక అలా ఏడుస్తూ చూస్తుండిపోతుంది. తన కళ్లెదుటే తన ప్రియాతిప్రియమైన గుడ్లను పాము తినేస్తుంటే ఏడవడం మినహా ఏమీ చేయలేకపోతుంది.

♦♦♦

రెండు కాకులనూ ఓదార్చడానికి అడవిలో వున్న కాకులన్నీ వచ్చేస్తాయి. అందులో ఒక కాకి ఇలా చెప్తుంది.

"ఈ పక్కనే ఓ వృద్ధ నక్క వుంది. దానికి అమితమైన తెలివితేటలున్నాయి. మీ సమస్యకు ఏదైనా పరిష్కారం చూపుతుంది. వెళ్లి కలవండి".

ఆ ప్రకారమే కాకులు కొన్ని వెళ్లి నక్కను కలుస్తాయి. నక్క బాగా ఆలోచించి కాకమ్మ చెవిలో ఏదో చెప్తుంది. ఆ ప్రకారమే చేయాలనుకొంటాయి కాకులన్నీ. మరునాడు అడవిలో వున్న సరస్సు దగ్గరకెళ్లి కాపువేస్తాయి. చూస్తుండగానే ఆ దేశపు రాకుమార్తె తన చెలికత్తెలతో కలిసి స్నానానికి వస్తుంది. అంతా తమ వంటి మీదున్న నగలను తీసి ఒడ్డు మీద పెట్టి స్నానం చేస్తుంటారు. సరిగ్గా ఆ సమయంలో కాకమ్మ కావ్ కావ్‌మంటూ రాకుమారి నగను తీసుకెళ్లి పాము నివసించే పుట్టలో వేస్తుంది.

ఆ వెనకే చెలికత్తెలు, సైనికులు వచ్చి నగ కోసం పుట్ట తవ్వుతారు. ఇంకేముంది? పాము బయటపడుతుంది. దాన్ని చంపేసి...నగ తీసుకొని వెళ్లిపోతారు. అలా కాకమ్మ సమస్య తీరుతుంది. కథ సుఖాంతమౌతుంది.

మనీ మహిమ



పైసా...డబ్బు...మనీ...రూపయా...డాలర్..పౌండ్..యూరో... పేరేదైతేనేం! పరమార్థం ఒక్కటే. మన అవసరాలు తీర్చే సాధనం అది. అందుకే దానికంత విలువ. రోడ్డు మీద నడిచేటప్పుడు వంద రూపాయల నోటు కనిపిస్తేనే మన కళ్లు జిగేల్‌మని మెరుస్తాయి. అలాంటిది ఒక పేద్ద మంచు దిమ్మెలో 1000 ఆస్ట్రేలియన్ డాలర్లు కనిపిస్తే... ఎగబడి తీసేసుకోమూ! అదే జరుగుతోందిక్కడ. ఇంతకీ ఈ దృశ్యం ఎక్కడిదనేగా మీ సందేహం?! సిడ్నీలో జరిగింది బాస్. ఎలాగైనా సరే మంచు దిమ్మెను పగలగొట్టి డాలర్లు సొంతం చేసుకోవాలని ఎంతగా ప్రయత్నిస్తున్నారో చూడండి... అంతా మనీ మాయ.